ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

ఏనాటి కాలమునకు తగిన దుస్తులు కావలెనంటి! నూలు రాయలి చీరలు జర్జిగాలైన వస్త్రాల చిర్నీస్ మరియు చిన్నస్ చీరెలు మరియు గ్వాలియర్ రేయాన్ సూటింగ్స్‌లో కొత్త స్టాకు వచ్చింది
వచ్చియుండి
సి. ఎస్. ఇదర్స్
వస్త్రాల వ్యాపారులు
సత్యనగర్, సికిందరాబాద్ (ఆంధ్ర) ఫోన్: 42054
P. చిలుకి సత్యనారాయణ

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

పెళ్ళి కుమార్తెలకు ప్రత్యేకం
బనారస్, కటాన్
చీరెలు
ఎన్నికకు అనేక సమూనాలు అందమైన రంగులలో అధిక శ్రేణిలో వున్నవి.
ఖాన్స్
117-మహాత్మాగాంధీరోడ్. సికింద్రాబాద్ ఫోన్: 75606
(Khan & Sons)

సంపుటి 11 : సంచిక 157 * సికిందరాబాద్ 11—3—1971 గురువారం * 6 పేజీలు : 13 పైసలు

198 స్థానాలలో 147 అధికార కాంగ్రెస్ కైవసం

ఇందిర, చవాన్, ఫక్రుద్దీన్ విజయం: పాటిల్, మసానీ, పెర్నాండెజ్ ఓటమి

మురార్జీ, వాజపేయి ప్రభృతి నాయకుల గెలుపు: ఢిల్లీలో జనసంఘ్ ఘోర పరాజయం

న్యూఢిల్లీ, మార్చి 10 (యు.ఎన్.ఐ., పి.టి.ఐ)

సోషలిస్టు కార్యక్రమాలు అమలుపరచాలనే తమ నిర్ణయానికి ప్రజల ఆమోదాన్ని పొందే నిమిత్తం ప్రధాని ఇందిరాగాంధీ జరిపించిన లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలలో నేటి రాత్రి పొద్దుపోయేవరకూ వెలిసిన ఫలితాల ప్రకారం అటు ప్రతిపక్ష కాంగ్రెస్ సంఘటనకు ఘోర పరాజయమూ, ఇటు అధికార కాంగ్రెస్‌కు ఘనవిజయం లభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

తమ పార్టీ అధికారంలోకల మహారాష్ట్రలోనేకాక ప్రతిపక్ష కాంగ్రెస్ సంఘటనకు బలమైన కేంద్రాలుగా భావి రాష్ట్రాలకు ఉత్తరప్రదేశ్‌వంటి రాష్ట్రాలలో ప్రైతం అధికస్థానాలు సాధించడం ద్వారానే తాలోక్‌సభలో అధికార కాంగ్రెస్‌కు పూర్ణ మెజారిటీ లభించడం దాదాపు ఖాయమనని పరిశీలకులు భావిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని 85 స్థానాలలోను 82 స్థానాల ఫలితాలు ప్రకటించగా అధికార కాంగ్రెస్‌కు 54 లభించాయి.

గత శాసనంలో మత కలహాలు సంభవించిన అలీగఢ్‌లో కేంద్ర మంత్రి యానసనరీమ్ ఓడిపోయారు. అయితే వి.కె.డి అభ్యర్థి శ్రీ శివమూర్తిశాస్త్రి 26 వేల వోట్ల మెజారిటీతో గెలుపొందారు. రద్దయిన లోక్‌సభలో తమ అభ్యర్థులు పాలనిధ్యం వహించిన మరి మూడు నియోజక వర్గాలలో కూడా అధికార కాంగ్రెస్ ఓడిపోయింది.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులైన శ్రీమతి సుచేతా కృపలాని ఫైజాబాద్‌లోనూ బి.కె.డి అభ్యర్థులు జనకసింగ్ మజుమదార్ నగర్‌లోనూ ఓడిపోయారు. చరణ్‌సింగ్‌పై అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ విజయ పాల్‌సింగ్ విజయం సాధించారు.

రాయబరేలి నియోజక వర్గం నుండి ప్రధాని ఇందిరాగాంధీ, పతాపగఢ్‌నుండి శ్రీ దినేశ్‌సింగ్ యు.పి లోక్‌దళ్ గెలుపొందిన విషయాలు తెలియవలసి ఉన్నాయి.

ఒక్కుమ్మడిగా ప్రతిపక్షం పొందిన అధికార కాంగ్రెస్ చేతులలో త్రియతులు ఎస్ కె పాటిల్ [ప్రతిపక్ష కాంగ్రెస్] ఎస్. ఆర్. మసానీ [స్వతంత్ర] డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ ప్రభృతులు ఓడిపోయారు.

మహారాష్ట్రలోని సతారానుండి వై.బి. చవాన్ అస్సామ్‌నుండి ఫక్రుద్దీన్ అహ్మద్ కేంద్ర మాజీ మంత్రి కె. డి. మాలవీయ ప్రభృతులు విజయం సాధించారు.

మహారాష్ట్రలో కూడా 41 స్థానాల ఫలితాలు ప్రకటించగా ఒక్కటి తప్ప మిగతా 37 స్థానాలకూ అధికారకాంగ్రెస్ సాధించుకున్నది.

బొంబాయి నగరంలో ఎస్ ఎస్ పి నాయకుడు పెర్నాండెజ్, ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా మాజీ సైన్యాధిపతి జనరల్ కరియప్ప

(మిగతా 2వ పేజీలో)

విజయం పరంపర సాధిస్తున్న ప్రధాని ఇందిరాగాంధీ

తెలంగాణాలో ఏడు స్థానాలు ప్రజాసమితి కైవసం

ఎమ్. ఆర్. కృష్ణ పరాజయం: ఆంధ్రలో ఆరుస్థానాల్లో అధికారకాంగ్రెస్ ఘనవిజయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 10

ఆంధ్ర ప్రాంతంలో నేడు ప్రకటించిన మొత్తం ఆరు స్థానాలను అధికార కాంగ్రెస్ తలంగాణాలో నేడు ప్రకటించిన మొత్తం ఏడు స్థానాలను ప్రజాసమితి గెలుచుకోవడంతో దేశంలోని మిగతా ప్రాంతాలలో వలెనే మన రాష్ట్రంలో కూడా ప్రతిపక్ష కాంగ్రెస్ సంఘటనకారు తీవ్రంగా దెబ్బ తిన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ స్వతంత్రపార్టీ ఉమ్మడి సంఘటన నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రొఫెసర్ ఎన్.జి.రంగాలు పోటీచేసిన నియోజకవర్గాలలో నేడు అర్ధరాత్రివరకు లెక్కించిన వోటులో వీరి ప్రత్యర్థులయిన అధికార కాంగ్రెస్ అభ్యర్థులే పైచేయిగా ఉన్నట్టు మొన్నటివరకు ప్రతిపక్ష కాంగ్రెస్ పథాన కార్యదర్శిగా ఉంటూ ఇటీవలనే అధికార కాంగ్రెస్‌లోచేరి న్యాయాల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న శ్రీ పెంకెటంటి వెంకటసుబ్బయ్య కు నవతరార్థిపై లక్షాముప్పైవేల మెజారిటితో గెలిచినట్లు అనధికారికంగా తెలిసింది.

కేంద్ర మంత్రులు డాక్టర్ కె.ఎల్. రావు, శ్రీ రఘురామయ్యలు, విజయవాడ గుంటూరు నియోజక వర్గాలనుండి పెద్ద మెజారిటితో గెలుపొందగా కేంద్ర మంత్రి యం ఆర్ కృష్ణ అంతే పెద్ద మెజారిటితో ప్రజాసమితి అభ్యర్థి చేతులో ఘోరంగా ఓడిపోయారు.

మాజీ డిప్యూటీ స్పీకరు శ్రీ యం. టి. రాజు నర్సాపూర్ నియోజకవర్గంనుండి పోటీచేసి లక్షా 83 వేల మెజారిటితో గెలుపొందారు. గుంటూరుజిల్లా కారి షిప్ అభ్యర్థుడు శ్రీ పేరూరు నాగేశ్వరరావు మరిలేవల్లం నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి దాదాపు రెండున్నర లక్షల మెజారిటితో గెలుపొందారు.

తలంగాణాలో ప్రజాసమితి అభ్యర్థులు శ్రీ ఎస్ బి గిరి (వరంగల్) శ్రీ యం.

(మిగతా 6వ పేజీలో)

పార్టీల బలాలు

న్యూఢిల్లీ, మార్చి 10

మొత్తం 518లోకసభ స్థానాలలోనూ నేటి రాత్రి 2-30గంటల వరకూ 198 స్థానాల ఫలితాలు వెల్లడైనాయి.

పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి

అధికార కాంగ్రెస్	147
ప్రతిపక్ష కాంగ్రెస్	9
స్వతంత్ర	7
జనసంఘ్	15
మితవాద కమ్యూనిస్ట్	4
ఎస్. ఎస్. డి	1
డి. ఎస్. పి	1
ఆర్. పి. ఎస్	5
మార్క్సిస్ట్	1
ఇతరులకు	9

అసెంబ్లీ ఎన్నికల్లో డి.యం.కె ఘన విజయం

మద్రాసు, మార్చి 10 (యు ఎన్ ఐ)

నేటి అర్ధరాత్రివరకు మద్రాసు రాష్ట్రంలోని 234 స్థానాల ఫలితాలు మాత్రమే వెలువడ్డారు. వీటిలో 21 స్థానాలను డి యం కె గెలుచుకున్నది. ప్రతిపక్ష కాంగ్రెసుకు బలమైన కేంద్రంగా ఉన్న ఆరు నియోజక వర్గాలను స్వతంత్ర పార్టీకి కేంద్రమైన ఒక నియోజక వర్గాన్ని డి యం. కె. కైవసం చేసుకున్నది.

ఇంతవరకు ప్రతిపక్ష కాంగ్రెసుకు ఒక స్థానం, స్వతంత్ర పార్టీకి ఒకస్థానం మాత్రమే లభించాయి.

అర్ధాంతర ఎన్నికలు పార్టీల బలాబలాలు

రాష్ట్రంలో మొత్తం స్థానాలు: 41 ప్రకటించిన ఫలితాలు:

పార్టీ పేరు	గడచిన లోక్‌సభలో బలం	ఈసారి పోటీ చేసిన స్థానాలు	గెలుచుకున్న స్థానాలు
అధికార కాంగ్రెస్	24	37	6
ప్రతిపక్ష కాంగ్రెస్	10	12	
స్వతంత్ర పార్టీ	8	9	
తెలంగాణా ప్రజాసమితి	...	14	7
కమ్యూనిస్టు	1	11	
మార్క్సిస్టు	...	5	
జనసంఘం	...	5	
ఎస్ ఎస్ పి	...	2	
రిపబ్లికన్	...	3	
ప్రైవేటి లేబర్ పార్టీ	...	7	
తెలంగాణా కాంగ్రెస్	...	7	
ఇండిపెండెంట్	3	95	

బెంగాల్‌లో 65శాతం మేర పోలింగ్

కలకత్తా, మార్చి 10 (పి టి ఐ)

దాదాపుగా అందరివంటి నక్సలైట్ల ఎన్నికల బహిష్కరణ వదంతులు ఎంత తీవ్రస్థాయిలో సాగినప్పటికీ పశ్చిమ బెంగాల్ వోటర్లు దీనిని నిరర్థకం చేయకుండా 1967ఎన్నికలలో వోటు లేసినంతమందే దాదాపు నేడు తమ వోటుహక్కు వినియోగించుకున్నారు.

1977 ఎన్నికలలో 66.3 శాతం మంది వోటర్లు తమవోటుహక్కు వినియోగించుకోగా ఈసారి 2కోట్ల 20లక్షల మందిలోనూ 65శాతం మంది వోటు వేసారని అధికారులు చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 40 లోక్‌సభ స్థానాలు, 277 విధానసభ స్థానాలకూ పోలింగ్ జరగడంతో ఇరవైఒకటో తేదీలో అర్ధాంతర ఎన్నికలు ముగిసినట్లే.

గత నాలుగేళ్ళలోనూ పశ్చిమబెంగాల్ విధానసభలో ఎన్నికలు జరగడం ఇది మూడవసారి.

బర్వాన్‌పిల్లా జాతూర్, మెర్‌మారి గాల్సి అసెంబ్లీ నియోజకవర్గాలలోని సుమారు 300కేంద్రాలలోనూ, ఇరవైమంది గిరిజనులున్న ధాకురా నియోజకవర్గంలోని 5కేంద్రాలలోనూ తప్ప రాష్ట్రంలోని మిగతా అన్ని పోలింగ్ కేంద్రాలలోనూ

(మిగతా 6వ పేజీలో)

జూన్‌లోగా అసెంబ్లీ అర్ధాంతర ఎన్నికలు జరిపించే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 10

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలలో ఆంధ్ర ప్రాంతంలో అధికార కాంగ్రెసుకు ఘనవిజయం లభించడంతో ఈ విధానసభకూడా వేసవిలోగానీ జూన్‌లోగానీ అర్ధాంతర ఎన్నికలు జరిపించవచ్చునని రాజకీయ వర్గాలలో ఊహాగానాలు సాగుతున్నాయి.

నేడు ఇక్కడ జరిగిన మంత్రివర్గ సమావేశంలోకూడా ఆ విషయం చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది. అయితే అధికారికంగా ఎటి నిర్ణయం తీసుకోలేదు.

రేపు ఆదివారం కామన్న ఏకాసనసభ సమావేశాలలో 'వోట్ ఆన్ అకౌంట్' బడ్జెట్ మాత్రమే ప్రవేశపెడతారు. ఆ సమావేశాలు పదిరోజులపాటుకూడా జరగవలసి లేదు. ఆరు నెలలకు సరిపడ ఖర్చులకు సంబంధించిన వోట్ ఆన్ అకౌంట్‌ను ఆమోదించి ఆ తరువాత అర్ధాంతర ఎన్నికల అనంతరం బడ్జెట్ సమావేశం జరగగలదని భావిస్తున్నారు.

ఎన్నికలపలితాలను సమీక్షించేనిమిత్తం ఈనెల 14వతేదీన ఇక్కడ సమావేశమవుతున్న ప్రదేశ్ అధికార కాంగ్రెస్ కార్యవర్గం అసెంబ్లీ అర్ధాంతర ఎన్నికల విషయాన్నికూడా పరిశీలించవచ్చునని భావిస్తున్నారు.

విధానసభనురద్దుచేసి లోకసభతోపాటే అసెంబ్లీకికూడా అర్ధాంతర ఎన్నికలు జరిపించడానికి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి యత్నించిన విషయం తాత్కాలికమేనని ఇప్పుడు స్పష్టమైనట్లుగానే. అటు దేశసమస్యలపై లోకసభ ఎన్నికలు జరపతలపెట్టినందువల్ల విధానసభ ఎన్నికలనువాటితో ముడిపెట్టాడాని పేర్కొంటూ ప్రధానిఇందిరాగాంధీ అప్పుడు ఆ అభ్యర్థనను తోసిపుచ్చారు. ఇప్పుడు లోకసభ ఎన్నికలు ముగిసి రష్యాలో విధానసభకు కూడా అర్ధాంతర ఎన్నికల నిర్వహణకు ముఖ్యమంత్రి పట్టుపట్టే అవకాశం కనపడుతున్నది.

పంచాంగం

గురువారం మార్చి 11

స్వస్తిశ్రీ చంద్రమాన సాధారణనామ సంవత్సరం ఫాల్గుణ పూర్ణిమ దివారాత్రములు పూర్తి. పుష్య దివారాత్రములు పూర్తి. వర్జ్యం మధ్యాహ్నం గం. 12-28 నిండి నిండి గం. 2-16 నిండివరకు,

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులకూ, వ్యాపార సంబంధ విషయములకూ గృహ నిర్మాణమునకు మార్పులకూ శుభము.

ఆంధ్రభూమి

గురువారం, 11 మార్చి 1971

జనాభా లెక్కల సేకరణ బహుళ ప్రయోజనాలు

పాలకవర్గంవారు. లెక్కచేయని అసేతాసేక పరిణామాలున్నాయి గాని. ఆజాతితాలో దేశంలోని జనాభా లెక్కల సేకరణ చేరదు:- నిన్నటినుండి జాతి జనసంఖ్యను అధికారికముగా లెక్కించే కార్యక్రమం ప్రారంభమైనది:- మూడు మాసాలలో పూర్తి అవుతుంది:- ఇదివరకే జరగవలసిన కార్యక్రమం "అర్ధాంతర-ఎన్నికలు" వచ్చి పడినందున వాయిదా పడింది;- ఎన్నికలు ముగిశాయి;- ఇంకా జనాన్ని లెక్కించే పని మొదలైంది.

మన జనాభా సంపద పుష్కలం;- సంత్రప్తి దశను దాటి ఆందోళన పడవలసిన స్థితికి వచ్చింది;- అందుకే "కుటుంబ నియంత్రణ" పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయడానికి పాలకులు, అనధికార సంస్థలవారూ గట్టిగా కృషి చేస్తున్నారు:- ప్రపంచ జనాభాలో "అరవవంతు" మనదేశంలో నివసిస్తున్నారని ఒక అంచనా;- మనుష్యసంపద మహాభాగ్యమని కొందరు సంతోషిస్తున్నారు;- భరతమాత అందరిని భరించలేదని జీవన ప్రమాణం పెరగుదలకు అవరోధముగా పరిణమించిందనీ మరి కొందరు హెచ్చరిస్తున్నారు;- భయపెడుతున్నవారిది మెజారిటీ పార్టీ;- దేశాన్ని పేదరికం పీడిస్తున్నది:- అరి రంగంలో అధికోత్పత్తిని మించి సంతానోత్పత్తి జరుగుతూంటే జీవన ప్రమాణాన్ని పెంచడం అసాధ్యమని విజ్ఞానవేదనులు అంటున్నారు.

వివాదాన్ని అటుంచుదాము;- జనాభా లెక్కల సేకరణ అత్యవసరం:- జనాభా లెక్కలు లక్ష మార్గాలలో అన్ని రంగాలవారికి కావాలి:- బహుముఖ ప్రయోజనాలున్నాయి.

జనాభా లెక్కల సేకరణ పదనంవత్సరాలకొకసారి జరుగుతుంది:- దేశ జనసంఖ్యను లెక్కించే విధానాన్ని వందనంవత్సరాల క్రితం బ్రిటిష్ సామ్రాజ్యవాద పరిపాలకులు ప్రవేశపెట్టారని బాలామంది భావిస్తారు;- ఒకవిధంగా అది యథార్థం; కాదన లేము; ఇంకొకవిధంగా నిజంకాదు;- బ్రిటిష్‌వారు ఒక పద్ధతిని అనుసరించారు;- కాలానుగుణంగా శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్టారు;- జనాభా లెక్కల ప్రాముఖ్యం అంతకు పూర్వం పరిపాలకులకు తెలియదనడం హాస్యాస్పదం:- క్రీస్తుపూర్వం నాటి చంద్రగుప్త మౌర్య సామ్రాజ్యం కాలంనుండీ అయా పరిపాలకులు జనాభా లెక్కలను సేకరిస్తూనే వచ్చారు;- చంద్రగుప్తుని మహామంత్రి ఆర్య చాణక్యుడు అలనాటి అవసరాల కనుగుణంగా జనాభా లెక్కలను శాస్త్రీయ పద్ధతులపైన ఎప్పటికప్పుడు సేకరించిన రాజ్యతంత్రజ్ఞుడు; మొగలాయీ చక్రవర్తులు కూడా జనాభాలెక్కల పట్ల శ్రద్ధ వహించేవారు.

సంవిధానాలలో వ్యత్యాసాలుండడం సహజం;- వందనంవత్సరాలక్రితం అనుసరించిన విధానాలకూ, నేటి పద్ధతులకూ, ఎక్కడా పోలిక లేదు.

జనాభా లెక్కల సేకరణ కేవలం తలకాయిల లెక్కింపు కాదు;- జనాభా లెక్కల సేకరణ అధికారులు జాతీయ జీవనాన్ని వీలైనంతవరకూ శాస్త్రీయముగా పరిశోధిస్తున్నారు:- సాంఘిక జీవనం, ప్రాంతీయ సంస్కృతుల వ్యత్యాసాలు;- ఆర్థిక స్థితిగతులు;- సామాజిక పరిణామాలు;- "మనుష్య జీవ-వికాసం";- అన్నింటినీ పరిశీలించి, వివరాలు సేకరిస్తున్నారు;- లభించిన సమాచారాన్ని క్రోడీకరించి. అమూల్యమైన "విజ్ఞాన సర్వస్వాలను" ప్రచురిస్తున్నారు;- సాంఘిక శాస్త్రజ్ఞులకు అవి పెన్నిధి వంటివి;- గ్రామసీమలలో వృత్తులు పనిపాటలు, పండుగలు, స్థలపురాణాలు, వేడుకలు, వినోదాలు, ఆచారాలు, గ్రామీణ వ్యవస్థలో మహిళల స్థానం, స్త్రీ పురుష సంబంధాలు, వివాహ వ్యవస్థ;- వెనుకబడిన హరిజనుల, గిరిజనుల దయనీయస్థితి— అన్నింటినీ. యింకెన్నింటినో, పటికల సహాయంతో వివరిస్తున్నారు;- గ్రామీణ ఆర్థిక వ్యవస్థకూ భౌగోళిక స్థితుగతులకూ లంకె ఉందని తెలియచేసే దృశ్యాదృశ్య ఆధారాలను సూచిస్తున్నారు

జనాభా లెక్కల సేకరణ కార్యక్రమంతో జనావళి అందరూ సహకరించడం దేశానికి మేలు చేకూర్చుతుంది;- ఇది ఎన్నికల సంరంభం వంటిదికాదు;— జాతీయజీవనం వెలుగునీడల నిశిత పరిశీలన:- దేశం ఎంతవరకూ అభ్యుదయాన్ని సాధించింది?- అడుగుపొరల ప్రేరణలు ఎలా ఉన్నాయి?- మనం నిజంగా ఇరవైయో శతాబ్దంలో ఎంతవరకూ జీవిస్తున్నాము?— కార్మికులు, సడిమి బడుగులు, ఉన్నత దనికస్వాములు. తమ ఆదాయాలను ఏ విధంగా ఖర్చు చేస్తున్నారు?

ప్రజాలికల ప్రగతి, ఆధునిక జీవనవిధాన ప్రభావం, వయస్సులో తరాలమధ్య వ్యత్యాసం;— యి త్యాది కొత్త అంశాలు గ్రహించడానికి జనాభా లెక్కల సేకరణ చక్కగా తోడ్పడుతుంది;- కుల, మత, ప్రాబల్యాలు, రాజకీయాలపై వాటిప్రభావం— అన్నీ బోధపడతాయి;- ఇవాళ ఒక విచిత్ర పరిణామం వయోభేదంలో వచ్చిందని వింటున్నాము;- 25 సంవత్సరాలకు లోపు వయస్సు వారి సంఖ్య జనాభాలో అత్యధికంగా ఉంది;- 25/40 మధ్యలో వయస్సువారి సంఖ్య అతిస్వల్పం;- అనగా ఒక తరానికి తరం అంతరిస్తున్నదా?

జనాభా లెక్కల సేకరణ నిబ్బందితో సహకరించి వారు అడిగిన ప్రశ్నలనింటికీ దాపరికం లేకండా జవాబులు చెప్పడం ప్రజల కర్తవ్యం;- సమాచారం అంతా రహస్యంగా ఉంచుతారు;- చట్టరీత్యా రక్షణ ఉంది;- అంచేత నిర్భయంగా చెప్పవచ్చును.

(1వ పేజీ తరువాయి)

పశ్చిమబంగ కూడా ఓటమి తప్పలేదు. వార్తలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు కమలనయన్ బజాజ్ కూడా ఓడిపోయారు.

రాజధాని నగరమైన ఢిల్లీలోని ఏడు నియోజకవర్గాలలోనూ నేడు పట్టించిన నాలుగు స్థానాలూ అధికార కాంగ్రెస్‌కే లభించాయి వాటిలో ఒకటి అధికార కాంగ్రెస్ స్థానమైకగా విగతా మూడుస్థానాలనూ జనసంఘ్ నుండి గెలుచుకున్నది జనసంఘ్ నాయకుడు వి ధోకన్, యంగ్ టర్క్ నాయకుడు శశభూషణ్‌పై మధ్య పోటీ జరుగుతున్న నియోజక వర్గంలో మరిగతా మూడుస్థానాల ఫలితాలను గాని ఒకటస్థానం లభించాక అధికార కాంగ్రెస్‌కే లభించవచ్చని భావిస్తున్నారు

గుజరాత్‌లోకూడా అధికారకాంగ్రెస్‌పై ప్రతిపక్షకాంగ్రెస్ విజయం సాధించలేదు కనీ, గాంధీనగర్ స్థానాలు తిరిగి వోట్ల లెక్కిస్తున్నారు

మైసూర్‌లోని పదినియోజకవర్గాలలోనూ అధికార కాంగ్రెస్ అభ్యర్థులకే అధికంగా వోట్లు పడినట్టు లెక్కింపులో తేలిసినది

కేంద్రమంత్రులు పి కె ఆర్ వి రావు హనుమంతయ్య తమ ప్రత్యర్థులపై అధిక్యత సంపాదించుకుంటున్నట్టు తెలుస్తున్నది

రాజస్థాన్‌లో అధికార కాంగ్రెస్‌కు 8 స్థానాలు ప్రతిపక్ష కాంగ్రెస్ సంఘటనకు 5 స్థానాలూ లభించాయి.

హర్యానాలోని కైథారీ నియోజకవర్గంలో గుల్జారీలాల్ నందాకు ప్రత్యర్థిపై 4 వేల వోట్ల అధిక్యత ఉన్నది

పంజాబ్‌లోని పదకొండుస్థానాలలోనూ పది స్థానాలలో ఇంతవరకూ లెక్కించిన వోట్ల ప్రకారం అధికార కాంగ్రెస్‌కు విజయావకాశాలు లభించాయి.

శ్రీనగర్‌లో బక్షిగులామ్ మహమ్మద్‌పై సయీద్ అహ్మద్ ఎమ్ ఎల్ ఎ అధిక్యతలో ఉన్నారు.

బీహార్ మాజీ ముఖ్యమంత్రి బి పి మండల్ ఓడిపోయారు

చండీగఢ్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అమర్‌నాథ్ విద్యాలంకార్ ఎన్నికైనారు

బీహార్‌లోని మాంఘీర్ నియోజకవర్గం నుండి పోటీచేసిన మధులిమాయేకూడా అధికార కాంగ్రెస్ చేతులలో ఓడిపోయారు

తిరువరనుండి మార్క్సిస్టు అభ్యర్థిగెలుపొందారు

గోవిందదాస్

యు పి లోని రబాన్ని నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గోవిందదాస్ ఎన్నికైనారు

యు పి లోని అల్మోరా నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నరేంద్రసింగ్ ఎన్నికైనారు

యు పి లోని ఘోసి నుండి సమ్యూనిస్టు పార్టి అభ్యర్థి శ్రీ అజాండే రాయ్ ఎన్నికైనారు

ఉత్తర ప్రదేశ్‌లోని పెన్‌పురి నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మహారాజ్ సింగ్ గెలుపొందారు

ఉత్తర ప్రదేశ్‌లోని రాబర్ట్‌గంజ్ రిజర్వుడ్ స్థానంనుండి లోగడ సత్యుడుగా ఉన్న రామస్వరూప్ (అధికారకాంగ్రెస్) ఈ సారి కూడా ఈస్థానాన్ని దక్కించుకున్నారు.

మహారాష్ట్రలోని బారంగాబాద్ నియోజక వర్గంలో లోగడ సత్యుడుగా ఉన్న శ్రీ యం యన్. పలోద్‌కర్ (అధికార కాంగ్రెస్) ఈ సారికూడా ఈ స్థానాన్ని గెలుచుకున్నారు తలాలా లోగడ సత్యుడుగా బాబూరావ్ జంగ్ కాలే (అధికార కాంగ్రెస్) తిరిగి ఈ స్థానాన్ని దక్కించుకున్నారు

రాజస్థాన్‌లో టోంక్ రిజర్వుడు నియోజక వర్గం నుండి లోగడ సత్యుడుగాఉన్న రామ్‌కిషర్ (స్వతంత్ర) తిరిగి ఈస్థానాన్ని గెలుచుకున్నారు

ఉత్తరప్రదేశ్‌లోని చందౌలీలో నియోజక వర్గం నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సదాకర్‌పాండే ఎన్నికైనారు.

ఉత్తర ప్రదేశ్‌లోని బసగానుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామ్ నూరత్ ఎన్నికైనారు

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నర్సింగ్ నారాయణ ఎన్నికైనారు

ఉత్తరప్రదేశ్‌లోని హామిర్‌పూర్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి స్వామి బ్రహ్మానందజీ ఎన్నికైనారు

జీవరాజ్ మెహతా

గుజరాత్‌లోని అమ్రేలి నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జీవరాజ్ మెహతా ఎన్నికైనారు

ఉత్తర ప్రదేశ్‌లోని అగ్రానుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జీత్ అలీ సింగ్ ఎన్నికైనారు.

పి. సి. సేఠి

కేంద్ర మంత్రి శ్రీ పి సి. సేఠి ఇండోర్ నియోజకవర్గం నుండి ఎన్నికైనారు

ఉత్తర ప్రదేశ్‌లోని హత్రాస్ నుండిఅధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చంద్రపాల్ సైనాని ఎన్నికైనారు.

మార్మగోవా (దక్షిణగోవా) నుండి శ్రీఎరాస్మోడినిస్ట్రా యునైటెడ్ గోవన్ పార్టీ అభ్యర్థి ఎన్నికైనారు. శ్రీ సిక్వీరాను అధికార కాంగ్రెస్ బలపరిచింది.

అహ్మదాబాద్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఇందులాల్ యాజ్నిక్ ఎన్నికైనారు

దినేశ్ సింగ్

కేంద్ర హరిజనసంక్షేమశాఖామంత్రి శ్రీ దినేశ్‌సింగ్ యు పి లోని ప్రతాప్‌గఢ్ నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

ఉత్తరప్రదేశ్‌లోని బాలియా నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బందిక్రాప్రసాద్ ఎన్నికైనారు

యు పి లోని పైజాబాదునుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామకృష్ణ సిన్హా ఎన్నికైనారు

ఉత్తరప్రదేశ్‌లోని మోహన్‌లాల్ గంజ్ నుండి శ్రీమతి గంగాదేవి (అధికార కాంగ్రెస్) ఎన్నికైనారు

బీహార్‌లోని కిషన్‌గంజ్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జమిలాల్ రహమాన్ ఎన్నికైనారు

మొరార్జీ ఎన్నిక

గుజరాత్‌లోని సూరత్‌నుండి శ్రీ మొరార్జీదేశాయ్ ఎన్నికైనారు

ఉత్తర ప్రదేశ్‌లోని అజ్మీర్‌పూర్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాంజీరామ్ ఎన్నికైనారు.

ఉత్తర ప్రదేశ్ రాంపూర్ లోక్సభనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి శీలా కౌల్ ఎన్నికైనారు.

చాందనీ చౌక్ (ఢిల్లీ)

ఢిల్లీలోనిచాందనీచౌక్‌నియోజకవర్గంలో అధికారకాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి సుభద్రా జోషి, సమీప ప్రత్యర్థి వేల రామకుంగలపరిపై మూడు వేల మెజారిటీతో గెలుపొందారు. లోగడ జనసంఘానికిచెందిన ఈ స్థానాన్ని ఇప్పుడు అధికార కాంగ్రెసు గెలుచుకున్నది

శ్రీ మతి సుభద్రాజోషి (అ కాం) 88907

రామగోపాల్ శాల్‌వాలా (జనసంఘ్) 48654

ప్రతాప్‌సింగ్ లోహియా (ప్రతిపక్షకాంగ్రెస్) 2464

బాబాదాసి గుప్త (ఎస్ ఎస్.పి) 498

మధ్య ప్రదేశ్ రాజధాని భోపాల్ నుండి కేంద్ర మంత్రి శ్రీ పి సి భర్గవ (అధికార కాంగ్రెసు) ఎన్నికైనారు.

గంగానగర్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పన్నాలాల్ బరడాల్ ఎన్నికైనారు

రాజస్థాన్‌లోని బార్మర్‌నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అమృతనహతా ఎన్నికైనారు.

సింగ్‌భూమ్ (బీహార్ నుండి అఖిల భారత జరఖండ్ పార్టీ అభ్యర్థి శ్రీ మోహన్ సింగ్‌పూరి ఎన్నికైనారు

ఉత్తర ప్రదేశ్‌లోని మహరాజ్‌గంజ్ నుండి ఇండిపెండెంట్ శ్రీ సజ్జిన్‌బాలా నళ్వా ఎన్నికైనారు

మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనిత రాజసింగ్ చౌదరి ఎన్నికైనారు. ఓడిపోయిన వారిలో అధికార కాంగ్రెసి అభ్యర్థి ఒకరు

యు పి లోని ఎటువానుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శంకర తివారి ఎన్నికైనారు

ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చత్రపతి అంబేష్ ఎన్నికైనారు.

దాదానగర హవేలినుండి అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామభాయిపటేల్ గెలుపొందారు.

యు పి లోని గర్వాల్‌నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ప్రతాప్‌సింగ్ ఎన్నికైనారు.

రాజస్థాన్‌లోని అజ్మీర్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విశ్వేశ్వరనాథ్ భార్గవ ఎన్నికైనారు

యు పి లోని లాల్‌గంజ్‌నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామ్‌ధన్ ఎన్నికైనారు

యు పి లోని బదాన్‌నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కరణ్‌సింగ్ యాదవ్ ఎన్నికైనారు

యు పి లోని ఖేరినుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బజగోవిందే ఎన్నికైనారు.

మధ్య ప్రదేశ్‌లోని బింద్రానుండిఅధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గౌరిశంకర్ మిశ్రా ఎన్నికైనారు

వాజ్‌పేయి

మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ నుండి జనసంఘ అభ్యర్థి శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి ఎన్నికైనారు

గుజరాత్‌లోని జూనాగఢ్ నుండి అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్. ఆర్. వెకారియా ఎన్నికైనారు

ఉత్తరప్రదేశ్ గాజీపూర్‌లో మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సర్జూపాండే గెలుపొందారు

ఉత్తరప్రదేశ్‌లో బహరాయిచ్ నియోజక వర్గంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బదలూరామ్ తన ప్రత్యర్థి జనసంఘ అభ్యర్థి శ్రీ ఓంప్రకాశ్ త్యాగిని 2549 వోట్ల మెజారిటితో ఓడించారు. లోగడ జనసంఘానికి చెందిన ఈ స్థానాన్ని ఈ సారి అధికారకాంగ్రెస్ గెలుచుకున్నది

యంగ్‌టర్క్ అమృతనహతా

దేశంలో అన్నిటి కంటె పెద్ద నియోజక వర్గమైన బర్మేర్ (రాజస్థాన్ లో అధికార కాంగ్రెసు అభ్యర్థి యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ అమృత నహతా తన సమీప ప్రత్యర్థియైన జనసంఘ అభ్యర్థి శ్రీ భైరాన్‌సింగ్ షేఖావత్‌పై 50 వేల మెజారిటితో గెలుపొందారు.

బిహార్‌లోని హజారీబాగ్ నియోజక వర్గంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దామోదర్ పాండే తొమ్మిదివేల మెజారిటితో గెలిచారు.

పాటిల్ ఓటమి

ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్రనాయకులలో ఒకరైన శ్రీఎస్.కె పాటిల్ బనస్కాంత (గుజరాత్) నియోజక వర్గంలో ఓడిపోయారు అయనపై అధికార కాంగ్రెసి అభ్యర్థి శ్రీ పోపట్‌లాల్ తోవిఎన్నికైనారు

రాజస్థాన్‌లోని సిద్దినుండి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ రాజా బహదూర్‌సింగ్ ఎన్నికైనారు

గుజరాత్‌లోని ఛోటా నియోజక వర్గంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి మాన్ సింగ్ జతిరాజా తిరిగి ఎన్నికైనారు

రాజస్థాన్‌లోని జైపూర్ నియోజకవర్గం నుండి స్వతంత్రపార్టీ అరిపున పోటీ చేసిన రాజ మాత గాయత్రిదేవి తిరిగి ఎన్నికైనారు

మసాని ఓటమి

గుజరాత్‌లోని రాజకోట్‌నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫనిభూషణ్ మసాని, స్వతంత్రపార్టీ అభ్యర్థుడు శ్రీ పి సి మసానీపై గెలుపొందారు

రాజస్థాన్‌లోని కుల్వాడ్ నియోజకవర్గంనుండి జనసంఘ అభ్యర్థి కిషన్‌రాజ్ సింగ్ ఎన్నికైనారు.

బొటాద్‌లో నియోజకవర్గం నుండి అధికార కాంగ్రెసు అభ్యర్థి గజేంద్రసింగ్ ఎన్నికైనారు

గుజరాత్‌లోని బరోడా నియోజకవర్గం నుండి ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి రాజా ఫతేసింగ్ గాయక్వాడ్ గెలుపొందారు లోగడ ఈ నియోజకవర్గంనుండి స్వతంత్రపార్టి అభ్యర్థి గెలుపొందారు.

ఢిల్లి సదర్ నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి అమర్‌నాథ్ చావ్లాగెలుపొందారు లోగడ ఈస్థానం నుండి జనసంఘం అభ్యర్థి గెలుపొందారు.

గుజరాత్‌లో బుల్సార్ నియోజకవర్గం నుండి లోగడపార్టిమారుసత్యుడుగాఉన్న శ్రీనానూభాయిపటేల్ (ప్రతిపక్షకాంగ్రెస్) తిరిగిగెలుపొందారు,

మహారాష్ట్రలోని అకోలా నియోజకవర్గంలో అధికార కాంగ్రెసి అభ్యర్థి జాన్ మహమ్మద్ అసర్ పటేల్ గెలుపొందారు లోగడ కూడా ఆయన ఇదే నియోజకవర్గం ప్రతినిధిగా పార్లమెంటులో సభ్యులు

ఉత్తర ప్రదేశ్‌లోని ఫతేపూర్ నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి సంతోష్‌సింగ్ ఎన్నికైనారు.

రాజస్థాన్‌లోని భరత్‌పూర్ నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాజ్‌బహదూర్ ఎన్నికైనారు

మధ్యప్రదేశ్‌లోని భార్ గోసీలో జనసంఘం అభ్యర్థి శ్రీ రామచంద్రబఘేల్ గెలుపొందారు. లోగడ ఈ స్థానాన్నికాంగ్రెసు గెలుచుకున్నది

బిహార్‌లోని పాటలి రిజర్వుడ్ నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కుమారి కమల కిషోరి గెలుపొందారు. ఆమె లోగడకూడా ఇదే నియోజకవర్గం నుండి పార్లమెంటులో సభ్యులు.

చవాన్ విజయం

మహారాష్ట్రలోనినాందేడ్ నియోజకవర్గం నుండి పోటీచేసిన అధికారమంత్రి శ్రీ వై బి చవాన్ విజయం సాధించారు

సోంధి ఓటమి

న్యూఢిల్లి నియోజకవర్గంలో జనసంఘ నాయకుడు శ్రీ ఎమ్.ఎల్. సోంధిని 41 వేల వోట్ల తేడాతో ఓడించి అధికార కాంగ్రెసి అభ్యర్థి శ్రీమతి సుశీలనయ్యర్ విజయం సాధించారు. లోగడ ఈ స్థానాల నుండి గెలుపొందిన జనసంఘ ఈసారి ఓడిపోవడం విశేషం.

ఉత్తర ప్రదేశ్‌లోని బిల్‌హార్ నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి సరోజినీమహిషి గెలుపొందారు

బహుగుణ విజయం

ఉత్తరప్రదేశ్ అలహాబాద్ నియోజకవర్గంలో పోటీచేసిన అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్ బహుగుణ విజయం సాధించారు

ఎస్. ఎమ్. బెనర్జీ

అధికారకాంగ్రెస్ మద్దతుతో జాన్పూర్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ ఎస్.ఎమ్ బెనర్జీ గెలుపొందారు.

మధ్యప్రదేశ్‌లోని విదిశ నియోజకవర్గం నుండి సమీప పారిశ్రామికవేత్త శ్రీ రామ్‌నాథ్‌గోయంకా గెలుపొందారు.

ఉత్తర ప్రదేశ్‌లోని బందా నియోజకవర్గంలో జనసంఘ అభ్యర్థి శ్రీ రామరంతన్‌శర్మ గెలుపొందారు లోగడ ఇదే నియోజకవర్గం నుండి గెలిచిన మితవాద కమ్యూనిస్టుపార్టి ఈ సారి ఓడిపోయింది.

మహారాష్ట్రలోని హాట్ కనంగేల్ నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి కదమ్ ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని భామ్‌గాంవ్ రిజర్వుడు నియోజక వర్గంనుండి అధికార కాంగ్రెసి అభ్యర్థి శ్రీ ఎన్. కన్నూరి ఎన్నికయ్యారు.

మధ్యప్రదేశ్‌లోని నందర్‌బార్‌రిజర్వుడు నియోజక వర్గంనుండి అధికార కాంగ్రెసి అభ్యర్థి శ్రీ టి హెచ్ గావిత్ ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని సంగ్లినుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జి టి గోస్లేండే ఎన్నికయ్యారు

మహారాష్ట్రలోని ధూలియా నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి ఎ పాటిల్ ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని బీడ్‌నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. టి. పండిత్ ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని నందుర్ రిజర్వుడు నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి డి పట్టే ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని పర్భణి నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. డి దేశ్‌ముఖ్ ఎన్నికయ్యారు.

మహారాష్ట్రలోని రాహురీ నియోజకవర్గం నుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థి

భారతదేశంలో గోధుమ ఉత్పత్తి రెట్టింపయే అవకాశం

నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ బోర్లాగ్ విశ్వాసం

న్యూఢిల్లీ మార్చి 10 (పి టి ఐ)

గడచిన కొద్ది సంవత్సరాలలో గోధుమ పంటలను దిగుమతి చేసుకొన్న భారత దేశం మరల కొద్ది సంవత్సరాలలో ఈ పంటకు కావలసిన గోధుమపంటను పండించగలుగుతుందని నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ నార్మన్. ఇ. బోర్లాగ్ అన్నారు

గోధుమపంట అభివృద్ధికి రచించిన ప్రణాళికగాను 1970లో నోబెల్ బహుమతిని పొందిన డాక్టర్ బోర్లాగ్ అచ్చటికానుండి భారతదేశానికి వచ్చిన తొలి కాలంలోనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారతదేశంలోని లోపల మాట్లాడుతూ భారతదేశంలోని లోపల మంది రైతులు గోధుమలో అధికోత్పత్తిని తమ వ్యక్తిగత ప్రయత్నాలద్వారానే సాధించగలుగుతున్నారని చెప్పారు

అభివృద్ధిపథంలో గోధుమ ఉత్పత్తిని అభివృద్ధిచేయ వచ్చునని వచ్చిన వచ్చిలో ఇప్పుడున్న ఉత్పత్తికంటే రెండింతలు ఉత్పత్తిని సాధించగల పిలుస్తున్నదని. అయితే ఆ విషయం అనేక ఇతర విషయాలపైనకూడా ఆధారపడి ఉన్నదని డాక్టర్ బోర్లాగ్ అన్నారు.

జనాభా వ్యవహారాల సంస్థకు ఫోర్డు ఫౌండేషన్ గ్రాంటు

న్యూయార్క్. మార్చి 10 రాయిటర్

ఇటీవల ఏర్పాటైన భారత జనాభా పెరుగుదల వ్యవహారాలసంస్థ సి బ్బంది జీతాలకూ. ఇతర నిర్వహణ వ్యయానికి గాను ఫోర్డు ఫౌండేషన్ 67వేల డాలర్ల గ్రాంటును నేడు ప్రకటించింది.

జనాభా అభివృద్ధి నిరోధానికి కృషిచేసే స్వచ్ఛందసంస్థల పాత్రను క్రమపరచేయటానికి భారత జనాభా పెరుగుదల వ్యవహారాల సంస్థ కృషిచేస్తుంది.

భారతదేశంలోని రాజ్యాంగ కర్తలు పార్లమెంటరీ విధానాల అధ్యయన విద్యా సంస్థలో పరిశోధనలకూ. కడుపు కార్యక్రమాలకుగాను 2.39 700 డాలర్ గ్రాంటు కూడా ఫోర్డుఫౌండేషన్‌నుండి లభించింది

భారతదేశంలో సాంప్రదాయసాయ లభివృద్ధి పథకంలో నియమితులై ఉన్న నిపుణులకు సలహాదారులకూ ఆర్థికసహాయం అందజేసే నిమిత్తం 7 లక్షల 84 వేల డాలర్లు కూడా ఫోర్డు ఫౌండేషన్ భారత ప్రభుత్వానికి మంజూరు చేసింది

ప్రాంతీయ ప్రణాళిక పరిశోధనా సంస్థకై 3 లక్షల 97 వేల డాలర్లు న్యూఢిల్లీలోని ఐఐ సాంకేతికవిద్యా కేంద్రానికి 2 లక్షల డాలర్లకూడా ఫోర్డు ఫౌండేషన్ నుండి భారత దేశానికి గ్రాంటుగా లభించాయి

మిట్నాపు జెంగాల్‌లో కుటుంబ నియంత్రణ కేంద్రానికి సాంకేతిక సహాయం అందించవలసిన నిమిత్తం ఒక లక్ష 81 వేల డాలర్లకూడా ఫోర్డు ఫౌండేషన్ మంజూరు చేసింది.

నవ్యకళామండలి వార్షికోత్సవంలో కళాకారులకు సత్కారం

హైదరాబాద్. మార్చి 10

శ్రీ నవ్యకళామండలి 21వ వార్షికోత్సవం గత నెలాఖరులో జరిగినది

శ్రీ పప్పు శ్రీ రామమూర్తి స్వాగతం చెబుతూ ఈ సంస్థకాగిన చేయదగిన తోడ్పడిన వారందరికి కృతజ్ఞతలు అర్పించారు.

ఈ సందర్భంలో విధాన అతిథిగా హాజరైన శ్రీ ఆవుల సాంబశివరావు మంత్రిమండలిసేవలను ప్రశంసిస్తూ నిస్వార్థ సామాజ్యం పెరగిన ఈ రోజులలో నాటకరంగాన్ని విజయవంతంగా నిర్వహించడం సామాన్యమైన పనికాదన్నారు

దక్షిణమధ్యరైల్వే డివిజనల్ ఇంజనీర్ శ్రీ టి జయరావు సమావేశానికి అధ్యక్షత వహించారు తమ ప్రసంగంలో ఆయన నాటకరంగాభివృద్ధికి శ్రీ పప్పు శ్రీ రామమూర్తిచేసిన సేవలను ప్రశంసించారు.

ఈ ఉత్సవ సందర్భంలో మండలితరపున నటుడు జె వి రమణమూర్తి రచయితలు కోట సత్యనారాయణ తారక రామారావులకు 116 రూపాయల చొప్పున నగదు బహుమతులు ఇచ్చారు

శ్రీ వి యస్ ఆర్ అప్పారావు మాట్లాడుతూ "బహుజనాటక పోటీ" తీర్పు చేయాలన్న శ్రీ పప్పు అకాంక్ష నెరవేరుతుందన్న ఆశాభావం ప్రకటించారు.

ఈ ఉత్సవాల సందర్భంలో శ్రీ తారక రామారావు రచించిన హాస్యనాటకం శరజ్జగద్భ్రమ ప్రదర్శించారు. నాటకానికి శ్రీ పప్పు దర్శకత్వం వహించారు.

మూచివుడి నృత్యనిలయంవారు తర్క ప్రహేళి నృత్యనాటికను యువగానవద్దతిలో ప్రదర్శించారు.

గెలుపు తనదేనన్న రాజ్‌నారాయణ్ వ్యాఖ్యపై ఖండన

రాయ్‌బరేలి. మార్చి 10 (యు ఎన్ ఐ)

రాయ్‌బరేలి నియోజకవర్గంనుండి ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని ఓడించి తాను విజయం సాధించానని నిన్న ఇక్కడి ఒక సమావేశంలో సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజ నారాయణ్ చెప్పారన్నారని, అలా చెప్పకోవడాన్ని విమర్శిస్తూ "ఇందిరా సవర్తకజనతా పార్టీ" వారు ఒక పత్రికా ప్రకటన చేశారు

రాయ్‌బరేలిలో రాజ్‌నారాయణ్ నడిపిన స్థానిక ప్రజలలో ఏమాత్రం ఆసక్తిని కలిగించలేకపోయాయని అయన ఎక్కడ సమావేశం పెట్టినా జనం రాకుండా తనకార్యకర్తలను తానే దిగువ తరగతివారుకుంటూవచ్చారని హార్వారు పత్రికలు పేర్కొన్నారు.

శ్రీ రాజనారాయణ్ ఎన్నికల ప్రచారం నిర్మాణాత్మకమైన కార్యక్రమం ఆధారంగా కాకుండా, కేవలం ప్రధానిని ఆమె కుమారుడిని ఆమె పార్టీని దుయ్యబట్టడం ద్వారానే సాగినారని హార్వా గుర్తుచేసినది.

మొన్న దిల్లీలో పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ గెలుపు తనదేనని శ్రీ రాజ్‌నారాయణ్ చెప్పుకోవడంకూడా ఆయన ఓటమి ఉన్నారని తెలుపుతున్నదనీ, ఆయనకు ఘోరపరాజయం తప్పదని హార్వా పేర్కొనబడినది

ప్రధాని తమ ఎన్నికల ప్రచారంలో భోగంమేళాలను ఉపయోగించుకున్నారన్న శ్రీ రాజనారాయణ్ ఆరోపణ నిరాధారమైనదని వారు ఉండేవారు



శ్రీ నవ్యకళా నాట్యమండలి 21వ వార్షికోత్సవసభలో శ్రీ టి జయరావు ప్రసంగిస్తున్నదృశ్యం చిత్రంలో శ్రీయుతులు వి యస్ ఆర్ అప్పారావు వి వి రంగారావు, శ్రీ ఆవుల సాంబశివరావు, శ్రీ పప్పు ఉన్నారు

ఎయిర్‌లైన్సు మేనేజ్‌మెంటు ప్రతిపాదనకు సిబ్బంది సంఘం తిరస్కృతి

న్యూఢిల్లీ మార్చి 10 (పి టి ఐ)

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ లెక్కిన కలిసిబ్బందికి ఏలెక్కన సారి జీతాలు పెంచినదీ పంపిన సమాచారం తమకు సమ్మతంగా లేదనీ ఈ జీతాల పెంచింపు తాము కోరిన దానికంటె చాలా తక్కువగా ఉన్నదనీ భారత విమానాల లెక్కలవియన సంఘం తెలియజేసింది

మొన్నరాత్రి ఎయిర్‌లైన్సు సంస్థ సాంకేతిక సిబ్బందికి పెంచిచిన జీతాలు ఇదివరలో పెంచించిన దానికంటె 16 శాతం హెచ్చుగా ఉన్నాయని తెలిపింది

ఇప్పటున్న జీతాలపై 60 శాతం హెచ్చింపు జీతాలు లభించ జేయాలని ఇదివరలో భారత విమానాల లెక్కలవియన్ సంస్థ కూడా తరు కోర్కెను మార్చుకొని 60 శాతం హెచ్చింపయినా లభించక తప్పదని మరల తమ కోర్కెను ఎయిర్‌లైన్స్ సంస్థకు తెలియ జేశారు

బీహార్ ఉద్యోగులకు తాత్కాలిక సహాయం

పాట్నా మార్చి 10 (పి టి ఐ)

బీహార్ ప్రభుత్వం తమ ఉద్యోగులకు నెలకు 18రూపాయల నుండి 25 రూపాయలవరకు తాత్కాలిక సహాయం మంజూరు చేసినది ది న పల్లె ప్రభుత్వానికి దీనివలన ఐదున్నరకోట్లు అదనపు ఖర్చు అవుతుంది

బాపురెడ్డి మృతిపట్ల ఉపాధ్యాయులసంతాపం

వేములవాడ మార్చి 10

వేములవాడనమితిలోని గుండారంపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె బాపురెడ్డి ఈనెల 6వ తేదీ ఉదయం ఆకస్మికంగా మృతిచెందారు

శ్రీ బాపురెడ్డి మృతిపట్ల రాష్ట్ర విద్యాయ సంఘం వేములవాడ సమితి తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చింది.

కొత్తపల్లిలో మందిరానికి శంకుస్థాపన

మెదక్. మార్చి 10

కొత్తపల్లి గ్రామంలో "మత్తడిపోచమ్మ" మందిరానికి గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్ శ్రీ కె రామచంద్రరావు ఈనెల 8వతేదినశంకుస్థాపనచేసినారు. గ్రామస్థుల పెద్దసంఖ్యలో మేళతాళాలతో ఊరేగుతూ ఎందిర నిర్మాణప్రదేశానికి వచ్చినారు ఒక ఎత్తుగల పైన. ఊరికి చేరువగా రోడ్డు ప్రక్కన మందిర నిర్మాణానికిగానుచేదాలివ్వడానికి ఇచ్చికింగా ముందుకు వచ్చినారు గుమూరు మూడువేలవరకు ఖర్చు నాలైనట్టు తెలిసింది

నిర్మాణకార్యం వెంటనే పారంభమైంది ఉగాది నాటికి పూర్తిచేసేరీతిగా ఏర్పాట్లు జరిగినవి

కరాచీ మొహరం పండుగ ఊరేగింపులో ఒకరి మృతి

కరాచి మార్చి 10 (రాయిటర్)

గత సోమవారంనాడు ముస్లిముల పండుగ మొహరం సందర్భంగా కరాచీలో జరిగిన ఊరేగింపులో పెద్దకొట్లాటలు చెలరేగి ఒక వ్యక్తి మృతిచెందాడు. 48 మందికి గాయాలు తగిలాయి

ఊరేగింపు జరుపుతున్నవారిలో కోపోద్రిక్తులై కొట్లాటలకు దారితీస్తున్నవారిని చెదరగొట్టటానికై పోలీసులు లాఠీచార్జీ చేయటమే కాక బాష్పవాయు ప్రయోగం కూడా చేయవలసివచ్చింది

మహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమామ్ హుస్సేని 1880సంవత్సరాల క్రితం ఇరాక్‌లోని కర్బలా మైదానంలో వీరమరణం చెందిన సంఘటన సంస్మరణంగా పాకిస్తాన్ అంతటా ప్రజలు ఉత్సవం జరుపుకునే తరుణంలో ఈ కొట్లాటలు చెలరేగాయి.

కొజ్జాలు మగవారుగా పరిగణన

న్యూఢిల్లీ మార్చి 10 (యు ఎన్ ఐ)

మనదేశంలో ఎంతమంది కొజ్జాలు ఉన్నారు?

లెక్కతేలియదు. ఈ జనాభాలెక్కల సేకరణ తర్వాతకూడా తేలినే అవకాశంలేదు ఎందుకంటే జనాభాలెక్కలలో ఆడ మగ అన్న వివరాలే పేర్కొంటున్నారు. కొజ్జాలందరినిమగవారలో చేరుస్తున్నట్లు సెన్సస్‌కమిషనర్ శ్రీ చంద్రశేఖర్ చెప్పారు

ఢాకా పరిణామాలపై వాటన్స్యం వహించడమే ఇండియాకు ఉచితం

పార్లమెంటు సభ్యుడు జైరామ్‌దాస్ దౌలతరామ్ సూచన

బొంబాయి. మార్చి 10 (యు ఎన్ ఐ)

తూర్పు పాకిస్తాన్‌లోని రాజకీయ పరిణామాల దృష్ట్యా భారత ప్రభుత్వం కొత్త జాతీయ విధానాన్ని అనుసరించాలని, సంకీర్ణ పక్షాల నాయకుడు, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి చేసిన సూచనను పార్లమెంటు సభ్యుడు శ్రీ జైరామ్‌దాస్ దౌలతరామ్ ఖండించారు

తూర్పు పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వం తమ మద్దతును ప్రకటించాలని శ్రీ గోడే సూచించటంలో పొరపాటు లోపించినదని ఆయన వ్యాఖ్యానించారు

ఒకజాతిగా భారతదేశం ఇతర దేశాల అంతరంగిక విషయాలలో జోక్యంకలిగించుకొనటం కాని ఏదోఒకవైపానికి మద్దతును ప్రకటించటం కాని తగదని ఆయన అన్నారు అంతేకాక తూర్పు పాకిస్తాన్‌లోని పరిస్థితులు వాటి వాస్తవ స్థితిని బుజువు చేసుకొనేంతగా రూపొందలేదనీ అందువల్ల ఇప్పట్లో భారత ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌కు సంబంధించి ప్రత్యేకమైన జాతీయ విధానాన్ని ఏర్పాటు చేయటము తగదని ఆయన అన్నారు

ప్రస్తుత పరిస్థితులో తూర్పుపాకిస్తాన్‌కు సంబంధించిన విషయాలు ఏనాడు కొంత ఆసక్తిని కలిగించేవిగా ఉన్నప్పటికీ భారతదేశంపరిశీలకస్థాయిలోమా తమేవ్యవహరించటం యుక్తమని ఆయనఅన్నారు

పాక్ విమానాలపై నిషేధం తొలగించే ప్రసక్తి లేదు

జగజీవన్‌రామ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ. మార్చి 10 (పి టి ఐ)

భారతవిమానాన్ని పాకిస్తాన్‌కు మళ్లించి పేల్చివేసిన సంఘటనపై పాకిస్తాన్ భారత దేశంతో సంతృప్తికరమైన పరిష్కారం దొరకకపోతే పరదా పాకిస్తాన్ విమానాలను భారత భూభాగంపైగా పోనీయకుండా నిరోధించే నిర్ణయంలో మార్పుండదని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వ నిర్ణయంలో మార్పేమీ లేదని అయన పత్రికా ప్రతినిధులకు చెప్పారు

ఈవిషయానికి సంబంధించి రక్షణ మంత్రి జగజీవన్‌రామ్‌కూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయని పత్రికలలో వెలువడిన వార్తలను గురించి ప్రస్తావించగా వాటికి సమాధానంగా తనకూ ప్రధాన మంత్రికి తమవిషయంలో ఏకాభిప్రాయము ఉందని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

హనోయ్‌కి చైనా సహాయంపై ఒప్పందం

సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసినట్లు హనోయ్‌లో చౌ ఎన్ లై ప్రకటన

హాంకాంగ్. మార్చి 10 (రాయిటర్)

"అపరిక్రమణదారులకు వారి కీలుబొమ్మలకు" వ్యతిరేకంగా పోరాడేందుకు గైకొనవలసిన చర్యలను వివరించేందుకు ఉత్తర వియత్నాం - చైనా ఒక సంయుక్త ప్రకటనపై సంతకాలు చేసాయని చైనా ప్రధాని చౌ-ఎన్-లై హనోయ్‌లో అన్నారని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

అయితే ఈ ప్రకటలోని వివరాలను వెల్లడించలేదు.

"మా పరస్పర పర్యటన సంతృప్తికరమైన ఫలితాలు నిచ్చింది వియత్నాం చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య ప్రజల మధ్య సంబంధాలు మరింత పటిష్ఠపరంగా అభివృద్ధి చెందాయి అని చౌ ఎన్ లై హనోయ్‌లో ప్రసంగిస్తు అన్నారు.

"ఈ సంయుక్త ప్రకటన రెండు దేశాల ప్రజలమధ్య తిరుగులేని సౌభ్రాతృత్వ స్నేహ సంబంధాలకు సమైక్యతకు పరాకాష్ఠ అని రెండు దేశాల ప్రజలు కలసి పోరాటం సాగించి విజయం సాధించారని" ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్‌వాన్ డాంగ్ అన్నారు

"అమెరికన్ సామ్రాజ్య వాదులు ఉత్తర వియత్నాంపై దురాక్రమణకు ఎంత తీవ్రతరంచేస్తే చైనా ప్రజలు ఉత్తర వియత్నాంకు తమ సహాయాన్ని అంతగాను హెచ్చిస్తారని" హనోయ్ పత్రిక ఎర్రజెండా పత్రికలో పేర్కొంటూ పత్రికా ప్రకటించింది.

దక్షిణ వియత్నాం వైన్యాలు ఉత్తర వియత్నాంపై దాడులేసే సమయంలో చైనా తైవాన్ అందజేసే సహాయంగురించి చౌ ఎన్ లై ఉత్తర వియత్నాం నాయకులతో చర్చిస్తూ ఉంటారని భావిస్తున్నారు.

నేటినుండి 16 వరకూ విధానసభ సమీపంలో నిషేధాజ్ఞలు అమలు

హైదరాబాద్. మార్చి 10 (పి.టి.ఐ)

ఈ నెల 11 ఉదయం 8 గంటల నుండి 17వ తేదీ ఉదయం 8 గంటల వరకు రాష్ట్ర విధానసభకు ఒక కిలోమీటరు దూరంలో 5 గురుకాని అంతకంటె ఎక్కువగాని జనులు గుమికూడరాదని రాష్ట్ర పోలీస్ కమిషనర్ నిన్న నిషేధాజ్ఞలు జారీచేశారు

ముందుగా పోలీస్ కమిషనర్ అధికారం పొందిన ఊరేగింపుల విషయాలలో ఈ ఆజ్ఞల్ని వర్తింపచేయనిక్కూడా అయన వివరించారు

నేపాల్‌లో భద్రతా చట్టంక్రింద 49 మంది నిర్బంధం

ఖాట్మండు మార్చి 10 (యు ఎన్ ఐ)

నేపాల్‌లో భద్రతాచట్టంక్రింద 49 మంది వ్యక్తులను నిర్బంధించినట్టు హోంమంత్రి శ్రీ శైలేంద్రకుమార్ ఉపాధ్యాయ జాతీయపార్లమెంటులో నిన్న చెప్పారు

వారావు తీవ్రులు, మ్యాగజైనులకు సహాయంపునః పొరంభించే విషయమై పత్రికా విధానాన్ని ప్రజాకౌన్సిల్‌లో చర్చించిన అనంతరం నిర్ణయిస్తామని అయన చెప్పారు గత జనవరి 18నుండి తాత్కాలికంగా నిలుపుదలచేశారు

మైసూరు రాష్ట్రం లాటరీ

టికెట్టు కొని అత్యధిక ఫలం పొందండి

ఉగాది పండుగ సందర్భమున

మొదటి గొప్ప బహుమానం
రు.10 లక్షలు
(అన్ని సీరీస్‌కు కలిపి)
ఎక్కడాలేని కన్సోలేషన్ బహుమతులు
కన్సోలేషన్ బహుమతులు
రెండు గొప్ప బహుమతులు పొందిన టిక్కెట్లకు, ప్రతి ఒక్క సీరీస్‌లోను మొదటి ఆరు బహుమతులు పొందిన టిక్కెట్లకు ముందూ, వెనుకాగల టిక్కెట్లకుకూడా కన్సోలేషన్ బహుమతులు లభించగలదు.

రెండవ గొప్ప బహుమానం
రు. 5 లక్షలు
(అన్ని సీరీస్‌కు కలిపి)
వేలాది ఇతర బహుమతులు

1 మొదటి బహుమానం	రు. 1,00,000	లు ప్రతి ఒక్క సీరీస్‌కు
1 ద్వితీయ బహుమానం	రు. 50,000	లు ప్రతి ఒక్క సీరీస్‌కు
2 తృతీయ బహుమతులు	రు. 10,000	లు ప్రతి ఒక్క సీరీస్‌కు
4 చతుర్థ బహుమతులు	రు. 5,000	లు ప్రతి ఒక్క సీరీస్‌కు
20 పంచమ బహుమతులు	రు. 1,000	లు ప్రతి ఒక్క సీరీస్‌కు
50 ఆరవ బహుమతులు	రు. 500	లు ప్రతి ఒక్క సీరీస్‌కు
500 సప్తమ బహుమతులు	రు. 100	లు ప్రతి ఒక్క సీరీస్‌కు



పాకిస్తాన్‌కు లోకువ అయే నిర్ణయాలు తగవు

జనసంఘ్ నాయకుడు మధోక్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 10 (యు ఎన్ ఐ)

భారత భూభాగంపైగా పాక్ విమానాల ప్రయాణాన్ని నిషేధిస్తూ ప్రభుత్వంతీసిన తీర్మానాలు ఎదగి ఎదిరమైన ఒత్తిడితెచ్చి నవ్వలికి దడుతియరాదని జనసంఘ్‌నాయకుడు శ్రీ బాల్‌రాజ్ మధోక్ అన్నారు.

తూర్పుబెంగాల్‌లో ప్రజలు తమమాతృభూమి స్వాతంత్ర్యానికిపోరాటం సాగిస్తున్న తరుణంలో పైనిపేరం తొలగించినట్లయితే అ వక్షలను వెన్నుపోటు పొడిచినట్లే అవుతుందని ఆయన అన్నారు.

భారత విమానాన్ని మళ్లించి కాల్చివేయటమీతాకఖతర ముఖ్యవిషయాలలో సెంట్రల్ భారతప్రభుత్వంతో సంప్రదింపులకు పాకిస్తాన్ ఒప్పుకోనేవరకూ ఈనిషేధాన్ని రద్దుచేసే ప్రయత్నమేదీ చేయరాదనికూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు లోకువ అయిపోయే నిర్ణయాలేవీ శాశ్వత పరిష్కారం లేకుండాదని శ్రీ మధోక్ అన్నారు.



గాంధీ మెడికల్ కాలేజిలో మెడికల్ ఎగ్జిబిషన్‌కు మార్చి 4వ తేదీన ప్రారంభోత్సవం జరిపిన వైద్యశాల డైరెక్టర్ శ్రీ రమేష్‌పాయి ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

జవహర్ బాలసదన వార్షికోత్సవం

హైదరాబాద్, మార్చి 10

జవహర్ బాలసదన హిందీ విద్యాలయ వార్షికోత్సవం ఇటీవల శ్రీ విశ్వనాథబాసా అధ్యక్షతన జరిగింది

విద్యాలయ పథనా కార్యులు, వ్యవస్థాపకులు శ్రీ ఎమ్. చక్రపాణి వార్షికనివేదిక చదివారు.

ప్రభుత్వ కార్మిక శాఖ పర్యవేక్షకురాలి వారి తమ నివ్వందిలో సమావేశంలో పాల్గొన్నారు.

విద్యాలయాభివృద్ధికై శ్రీ చక్రపాణి చేసిన కృషిని అభినందిస్తూ పాఠశాలవారిన ప్రభుత్వానికి తెలియచ వలసిన అర్థిని తగ్గించే విషయంలో తాము కృషిచేయుదుమని తమ ప్రసంగాలలో శ్రీయుతులు కె. వి. వి నర్సింహారావుగారు, డాక్టర్ సత్యనారాయణ స్వామి, విశ్వనాథబాసా ప్రభృతులు తెలియచేసారు

ఈ సందర్భంగా బాలబాలికల వ్యాసరచన వక్తృత్వ నాటక, పాటలపోటీలు నిర్వహించారు విజేతలకు శ్రీ ఎమ్ లక్ష్మీపతి బహుమతులు ఇవ్వడానికై ఆంగీకరించారు ప్రథమ శ్రేణిలో పరీక్ష విద్యార్థికి 25 రూపాయల బహుమతి స్కాలర్‌షిప్ ప్రకటించారు.

చంద్రశకటం తిరిగి పనిచేస్తున్నట్టు టాస్ ప్రకటన

మాస్కో, మార్చి 10 (ఎ పి.)

సోవియట్ చంద్రశకటం లూనోఖోడ్ 1 వర్షాల నమయంలో తిరిగి పని పారంభించినట్లు సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది

సోమవారంనాడు ఈ శకటం 272 కిలోమీటర్ల దూరంవరకు నడచింది, చంద్రరాత్రిలో 15 రోజులపాటు వగలు 15 రోజులవరకు రాత్రి ఉంటాయి లూనోఖోడ్ చంద్రోదయంపై దిగిన తర్వాత అది మూడవ వగలు.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

10-3-71

తెల్ల జొన్నలు	84-00	88-00
దడ్డి	70-00	75-00
పచ్చ	64-00	66-00
పసుపు	180-00	205-00
కందులు	112-00	116-00
ఎర్రకందులుచిన్నవి	90-00	95-00
పెసలు	116-00	120-00
మినుములు	145-00	150-00
శనగలు	66-00	70-00
ఉలవలు	59-00	61-00
వేరుశెనగ	88-00	98-00
నువ్వులు	60-00	68-00
తవుడు	58-00	64-00
పుట్టి జొన్నలు	54-00	56-00
మిర్చి	280-00	400-00
చింతపండు	80-00	170-00
ఎలిగడ	80-00	180-00
తమలపాకు	18-00	20-00
గోధుమలు	110-00	125-00
ఎర్ర గోధుమలు	—	—
కనుపలు	118-00	120-00
నువ్వులు	280-00	285-00
తెల్లజీలకర్ర	—	—
పెసర	220-00	285-00
అముదాలు	168-00	154-00
పెద్ద కంది పప్పు	116-00	168-00
చిన్న కంది పప్పు	168-00	198-00
మినప పప్పు	195-00	205-00
పెసర పప్పు	152-00	156-00
శనగ పప్పు	102-00	108-00
బియ్యం	120-00	124-00
ధనియాలు	210-00	220-00
జీలకర్ర	125-00	130-00

అలహాబాద్ కల్లోలాల నివారణకై జాగ్రత్త చర్యలు తీసుకోలేదన వ్యాఖ్య

అణచివేయడంలోమట్టుకు ప్రభుత్వసమరవంతంగా వ్యవహరించినదని కమిషన్ నివేదిక

అహమ్మదాబాద్, మార్చి 10 (పి టి ఐ)

1969 సెప్టెంబరులో అహమ్మదాబాద్‌లోనూ గుజరాత్‌లోని ఇతర ప్రదేశాలలోనూ చెలరేగిన మత కలహాలకు గల కారణాలపై జస్టిస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో దర్యాప్తు జరిపిన కమిషన్ తమ దర్యాప్తు నివేదికను సమర్పిస్తూ ఈ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వం ఇదివరలో ఊహించలేని రీతిలో చెలరేగిన మత కలహాలన్ని అణచివేయటంలో సమర్థవంతంగా వ్యవహరించిందని పేర్కొన్నారు.

పోలీసులు ఈ కలహాలన్ని అణచివేయటంలో నిర్దేశరహితంగా కృషిసల్పారని కాని ఇంతటి తీవ్రమైన కల్లోలం చెలరేగకుండా నివారించగలమనే అనుమానం కలగని కారణంగా బాధ్యతతో వ్యవహరించలేకపోయారని కమిషన్ దర్యాప్తు నివేదికలో పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు జస్టిస్ శ్రీ జగన్మోహన రెడ్డి అధ్యక్షుడుగా గుజరాత్ హైకోర్టులోని అప్పీల్ న్యాయమూర్తులు జస్టిస్ శ్రీ నేపీర్ జాదీ జి. కె. వకీల్ జస్టిస్ శ్రీ ఎన్ నరేలాలు సభ్యులుగాను ఈ కమిషన్ గత అక్టోబరు 24వ తేదీన 1020 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది

గుజరాత్ ప్రభుత్వం ఈనివేదిక పారాంశాన్ని 20 పేజీలలో క్రోడీకరించి వతికలకు అందచేసిన కమిషన్ సమర్పించిన నివేదికను సాధారణాంశాలకు సంబంధించినంత వరకూ సమ్మతిస్తున్నామనీ కాని కమిషన్ పేర్కొన్న పరిశీలనాంశాలవిషయంలో పూర్తిగా సమ్మతించలేక పోతున్నామనీ వెల్లడి చేసింది.

కమిషన్‌చేసిన కొన్నిపరిశీలనపై మంచి వివరంగా దర్యాప్తు జరగవలసిన అవసరం ఉన్నదనీ అందువల్ల అవిషయాలపై పూర్తి వరిశీలన జరగాలని కోరతున్నామనీ కమిషన్ నివేదికలో పేర్కొన్నట్టు పోలీసులు మతకల్లోలాన్ని అణచివేయటంలో పూర్తి పరిశీలన జరిపి అవసరమైతే కమిషన్ సిఫార్సులకై తగుచర్యలు తీసుకొనదలచామని గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది

కాని కమిషన్ నివేదికలో 1969 సెప్టెంబరు 28వ తేదీన ఉదయం 10 గంటలకు సాయంత్రం ఒంటిగంటవరకూ సివిల్ అధికారులు మిలిటరీ అధికారులను సంప్రదించకుండా కర్ఫ్యూను తొలగించారని పేర్కొనటాన్ని సమర్థించలేకపోతున్నామని గుజరాత్ ప్రభుత్వం పేర్కొన్నది

కమిషన్ తమ దర్యాప్తు పారాంశంగా దేశంలో మత కలహాలు చెలరేగకుండా వివిధ నాయకులు పరిష్కార మార్గాలను కనుగొనాలనీ, అలా జరగకుండే ఈ వ్యాధి జాతి ఆరోగ్యాన్నే పాడుచేస్తుందనీ పేర్కొన్నారు

మత కలహాలు తరచ ఎత్తకుండా జాగ్రత్తపడలేకపోయినందుకు ప్రభుత్వాలను నిందించటం మన దేశ ప్రజలకు పరిపాటి అయిపోయిందని ఎరుకు ఎరిలో తన గ్రంథంలో రాయటాన్ని పేర్కొంటూ ప్రజలు ముఖ్యంగా విద్యావంతులైన వారు సమాజంలో మతకలహాలకు అవకాశం లేకుండా తగు జాగ్రతలు తీసుకొనడం తమ పౌరధర్మ కర్తవ్యంగా భావించాలనీ ప్రజల సహకారంలేని ఏ ప్రభుత్వము విజయవంతంగా పరిపాలన సాగించజాలదనీ కమిషన్ పేర్కొన్నారు

రుద్రంగిలో హరిజన దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, మార్చి 10

వేములవాడ పంచాయితి సమితిలో రుద్రంగి గ్రామంలో 28వ తేదీ హరిజనదినోత్సవం జరిగింది

గ్రామంలోని హరిజన వాడలు, గృహాలు ఆరోజు వరకు బంగా ఉంచబడ్డాయి

ఈ కలదర్శనంగా జరిగిన ఒక సమావేశానికి రుద్రంగి సర్పంచ్ శ్రీ గంగారామ్ అధ్యక్షత వహించారు

స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె మురళీధర్ హరిజనులు తమ పిల్లలను పాఠశాలలకు పంపి వారిని విద్యావంతులను చేయాలని ఉద్బోధించారు

సమితి విద్యా విస్తరణాధికారి శ్రీ బి విఠల్‌రావు మాట్లాడుతూహరిజనులు వదుత్వం తమకు కల్పిస్తున్న అవకాశాలను, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సదిగా పేర్కొన్నారు.

రుద్రంగి వి. యల్. డబ్ల్యు. శ్రీ రంగారావ్ హరిజన దినోత్సవ ప్రాముఖ్యత గూర్చి వివరించారు

అధ్యక్షత వహించిన శ్రీ గంగారామ్ కూడా ఈ సందర్భంలో మాట్లాడారు

ఆకాశవాణి

శుక్రవారం 12-3-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై.)

ఉ 6.30 నుండి 7.45 వరకు

42.02 మీ 6140 కిలోసై

ఉ 8-00 నుండి 9 30 వరకు

42-02 మీ (7140 కిలోసై)

ఉ 9-45 నుండి సా 5-15 వరకు

62 50 మీ (4800 కిలో సై.)

సా 6-55 నుండి రా 10-30 వరకు

ఉ 6-00 వందేమాతరం 6-10 భక్తిరంజని 6-40 సూక్తిమంజరి 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము 7.40 ఏప్ కిరణములు నాదస్వరం 8-00 హిందీలో వార్తలు 8-15 అంగ్రములో వార్తలు 8-30 భారతి రామచంద్రన్ 9-00 జాతీయగీత సూచన వసార సమాప్తి

11-35 ఉత్తర పాథమిక పాఠశాలకు మా 12-05 చిత్రసీమ 12-20 హిందీపాఠం 12-30 కార్మిక కార్యక్రమము 1-00 తరణోమందలి 1-30 అంగ్రములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 జాతీయగీత సూచన లలిత సంగీతం 2-10 పాఠశాలకు 2-30 వసార సమాప్తి.

సా 5-30 లలిత సంగీతం 5-55 వసార విశేషాలు 6-00 అంగ్రములో వార్తలు 6-05 పాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడవలు మాత్రమే) 6-25 వ విశేషాలు వారలకు వార్తా ప్రసారం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయం గృహ నిర్వహణ 7-30 చిత్రసీమ 7-45 సమైక్య 8-00 చిత్రసీమ 8-30 బి ఎ మనరేసిబార్ 8-45 హిందీలో వార్తలు (కడప, విశాఖపట్టణాలకు మాత్రమే) 9-00 అంగ్రములో వార్తలు 9-15 భారతి భారతి 9-30 విజయవాడవలె 10-30 అంగ్రములో వార్తలు 10-35 జాతీయగీత సూచన. జన గణమన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై.)

ఉ 6-00 వందేమాతరం 6-10 భక్తి సంగీత 6-35 హిందీలో వార్తలు 6-40 అంగ్రములో వార్తలు 6-45 బి ఎ. ప పాఠశాలకు 7-15 యువవాణి విద్యార్థులకు (ఉర్దూ) కందబజాత్యక్రమము చిత్రసీమ పిల్లిగానే 9-00 ప్రసార సమాప్తి

మా 2-00 నిలయవిద్యాంసుడు తల్లి 2-10 ఉర్దూలో వార్తలు 2-20 నిలయవిద్యాంసుడు తిరా 2-30 ఎప్ బాలమురళీకృష్ణ 3.00 ప్రసార సమాప్తి

సా 5-30 యువవాణి చిత్రసీమ సంగీత పరిచయం హిందూస్థానీ సంగీతం పిల్లిగానే 8-15 మరాటీ కార్యక్రమము 8-45 హిందీలో వార్తలు 9-00 పిల్లిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జన గణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం తులోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని. 6-40 అంగ్రములో వార్తలు 6-45 సూక్తి సుధావళి 6-50 పిల్లల పనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 సరసనవోదిని 8-00 హిందీలో వార్తలు 8-15 అంగ్రములో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మా 11-45 ఉచ్చతర ప్రాథమికపాఠశాలకు 12-00 చిత్రరంగిణి 12-30 కార్మికకార్యక్రమము పిల్లి సంగీతం 1-00 తరణిమందలి 1-30 అంగ్రములో వార్తలు 1-40 వసిదవంశము 1-50 తెలుగులో వార్తలు 2-00 జాతీయగీత సూచన 2-01 విరామసంగీతం ఉన్నత పాఠశాలకు 2-30 ప్రసార సమాప్తి

సా 5-30 హైదరాబాద్ వలె 5-55 స్థానిక ప్రకటనలు 6-00 అంగ్రములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పద్మజకనం 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 చిత్రరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సినీజనులకు 7-45 యువవాణి 8-45 హిందీలో వార్తలు 9-00 పిల్లిగానే 9-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ నుండి రిలే) 9-30 పిల్లవాడికి హక్కు 10-30 అంగ్రములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

కడప

888 కి మీ 340 కిలోసై

సా 5-55 నుండి రా 10-35 వరకు

శనివారములు మాత్రము

సా 5-55 నుండి రా 11-05 వరకు

విశాఖపట్నం

882 కి మీ 340 కిలోసై.

సా 5-55 నుండి రా 10-35 వరకు

కోఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీకు నాయకుల సూచన

హైదరాబాద్, మార్చి 10

కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్‌లోని ట్రైనింగ్ కోర్సులను ప్రభుత్వం అంగీకరించినదని గనుక వారు సమ్మె విరమించి మార్చి 16వ తేదీనుండి హైదరాబాద్ మహబూబ్‌నగర్ నల్లగొండ ఆదిలాబాద్ కరీంనగర్ ఖమ్మం జిల్లా కేంద్రాలలో పాక్షికట్రైనింగ్ తరగతులకు హాజరు కావాలని కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ సాంస్థాపక సంఘ కార్యదర్శి శ్రీ బి సత్యంరెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్ వెంకటాచారి ఒక పత్రిక ప్రకటన ద్వారా ట్రైనీలకు విజ్ఞప్తి చేశారు

సేలమ్ సంఘటనలపై భద్రాచలం దేవాలయ ధర్మకర్తల ఖండన

భద్రాచలం, మార్చి 10 (పి టి ఐ)

సేలమ్‌లో రామాయణ, సీత విగ్రహాలను అవమానిస్తూ ద్రవిడకజగం జరిపిన ఊరేగింపును ఖండిస్తూ శ్రీ సీతారామాలయం ధర్మకర్తలసంఘం నిన్నటి సమావేశంలో తీర్మానించినది

ఈ తీర్మానం ప్రతులను రాష్ట్రపతికి, ప్రధానికి, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులకు గవర్నర్లకు పంపించారు ఇకముందు ఇట్టివర్గములవల్ల ఏవర్గం వారి మతవిశ్వాసాలకు వ్యతిరేకంగకుండా చూడాలని ఇటీవర్గములకు జారకు లేనవారిపై తగినచర్యలు గైకొనాలని అ తీర్మానంలో కోరారు

నేపాల్ త్వరలోనే నౌకలను సేకరించే సూచన

కాట్మండు మార్చి 10 (యు. ఎన్.ఐ)

సముద్ర తీరంలేని నేపాల్ త్వరలోనే నౌకాయానానికి సంబంధించిన పథకాన్ని రూపొందించుకుని నేపాలీ నౌకలను రిజిస్టరు చేసేందుకు ఒక చట్టాన్ని తయారు చేయబోతున్నది

నేపాల్ జాతీయ పార్లమెంటు నిన్న ఇందుకు సంబంధించిన రెండు బిల్లులను ఆమోదించింది.

ఈ కొత్త చర్యల వల్ల నేపాల్ అంతర్జాతీయ వాణిజ్యం పెరుగుతుందని రవాణా కమ్యూనికేషన్ మంత్రి శ్రీ నవరాజ్ సుబేది తెలిపారు

నేపాల్ ప్రస్తుతం నౌకలు లేనప్పటికీ ఈ దేశం త్వరలోనే కొన్ని నౌకలను సేకరించాలని భావిస్తున్నది

నేపాల్‌కు పథకాన్ని తమ నౌకలపై ఉంచేందుకు కొన్ని విదేశీనౌకాయాన కంపెనీలు సుముఖత ప్రకటించాయి.

ఎయిర్ లైన్స్ సిబ్బందికి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 10 (యు.ఎన్ ఐ)

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది ఆందోళనపట్ల విరుద్ధమని యాజమాన్య వర్గం ప్రకటించినది

అత్యవసర సర్వీసుల నిర్వహణపట్లం శ్రీంద ఈ ప్రకటన చేశారు

ఉద్యోగులకు తమవిషయంలో హెచ్చరిక చేస్తూఅవాంఛనీయమైన చర్యలు తీసుకోక ముందే వనిలోకి తిరిగి రావాలని అసిస్టెంట్ జనరల్ మేనేజరు కోరారు.

అప్పాసాహెబ్ పట్వర్ధన్ కాలధర్మం

పూనా మార్చి 10 (పి టి ఐ.)

గత కొద్దికాలంగా అస్వస్థులుగా ఉన్న మహారాష్ట్ర సర్వోదయ కార్యకర్త శ్రీ ఎస్. వి పట్వర్ధన్ (అప్పాసాహెబ్) స్థానిక తారాచంద్ స్మారక ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు

క్షయవ్యాధితో ఆయన బాధపడుతున్నారు చికిత్సకై గతనెలలో ఆయనను ఆసుపత్రిలో చేర్చారు

గాంధేయ సిద్ధాంతాలకు తూ చ. తప్పకుండా ఆయన ఆచరణలోపెట్టేవారు.

పరిశీలకుని పంపాలని ఎన్నికల కమిషనర్‌కు శ్రీ నగర్ అభ్యర్థివిజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 10 (యు.ఎన్ ఐ)

శ్రీనగర్‌లోని శ్రీనగర్ లోక్‌సభ నియోజకవర్గాలనుండిఖండి పెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ వహీద్ అహ్మద్ షహీద్ పోటీలెక్కింపును పర్యవేక్షించడానికి పరిశీలకుని పంపవలసిందిగా ఎన్నికల కమిషనర్‌కు ఒక టెలిగ్రామ్ పంపారు.

పోటీలెక్కింపు నేటి ఉదయమే ప్రారంభమైనది

పరిశీలకుడిని పంపడానికి ఎన్నికల కమిషనర్ శ్రీ సేనవద్ద ఇంతకుపూర్వమే అంగీకరించి, ఒక అధికారిని పంపారు కూడా ఐతే విమానాల రాకపోకలకు కలిగిన అంతరాయంవల్ల ఆయన శ్రీనగర్ వెళ్లలేక పోయారు.

చైనీయులు టిబెట్ ప్రజలను తీవంగా బాధిస్తున్నారని దలైలామా ఆరోపణ

బక్సా (అస్సామ్), మార్చి 10 (రాయిటర్)

"టిబెట్ ప్రజలు చైనా కమ్యూనిస్టుల చేతిలో ఇదివరికెన్నడూ లేనంతగా బాధలు సహనభవిస్తున్నారని" దలైలామా నిన్న ఒక ప్రకటనలో అన్నారు.

"మా దేశ ప్రజలు అనుభవిస్తున్న అకథనీయ వేదనకం, దుఃఖాన్ని వర్ణించేందుకు మాటలు చాలవు" అని ఆయన ఇక్కడ టిబెట్ శరణార్థుల శిబిరం వారుపంచిన ప్రకటనలో అన్నారు

దలైలామా పనుతం హిమాచల్ ప్రదేశ్ (ఇండియా)లో నివసించేందుకు ఉన్నారు

టిబెట్ ప్రజలు చైనాఆధిపత్యాన్ని తోసిపుచ్చి స్వాతంత్ర్యం పొందుతారనిఆయన ఆశాభావం వెలిబుచ్చారు,

బరౌని పోస్టుమాష్టరుకు కత్తిపోట్లు, 32 వేల రూపాయల అపహరణ

పాట్నా, మార్చి 10 యు ఎన్ ఐ.

బరౌనీలోని చమురుబావి శుద్ధి కర్మాగారం పట్టణ ప్రాంతంలోని పోస్టుమాస్టర్‌పై ఒక దుండగులముఠా దాడిజరిపి అతనిని కత్తితోపొడిచి 32వేల రూపాయల నగదును తనుకొని పారిపోయారని నిన్న అందిన అధికారవార్తలు తెలియజేశాయి.

పోస్టుమాస్టరు, క్యాషియర్, ఇద్దరూకలసి బ్యాంకు నుండి పోస్టాఫీసుకు వెడుతుండగా దుండగులు వారికి దగరలో దేతిబాంబు విసిరి పేల్చారని దానివల్ల క్యాషియర్‌కుగాయాలు తగిలాయనీ, ఇద్దరినీ తన్నితిలో దెబ్బతినీ వారికి ప్రాణాపాయస్థితిమాత్రం లేదనీ వార్తలో తెలియజేశారు

ప్రపంచదేశాల మధ్య వ్యత్యాసాలపై రాష్ట్రపతి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 10 (పి టి ఐ)

ప్రపంచంలో వివిధ ప్రాంతాలమధ్య వారి తమ్మాలను, రాష్ట్రపతి శ్రీ వి. వి గిరి నేడు ఖండించారు.

ప్రజ్ఞానిక, సాంకేతిక రంగాలలో బహుముఖమైన అభివృద్ధి జరిగిన ఈ యుగంలో ఇంతటి వ్యత్యాసాలు ఉండడం ఎంతైన విషయమని రాష్ట్రపతి అన్నారు

శ్యామల విశ్వవిద్యాలయంలో నూతనవాఙ్మయం అనే విషయంపై జరిగిన చర్చాగోష్ఠి సందర్భంగా రాష్ట్రపతి పై విధంగా అన్నారు.

13న ఢిల్లీలో జనసంఘ్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 10 (పి టి ఐ)

అర్థాంతర ఎన్నికల ఫలితాలను గూర్చి సమీక్షించడానికి, జనసంఘ్ భావి కార్యక్రమాలను విధానాలను గూర్చి మదింపు వేసుకోవడానికిగాను, జనసంఘ్ జాతీయ కార్యవర్గం కేంద్ర పార్లమెంటరీబోర్డు యీనెల 13వ తేదీ నుండి 16వతేదీవరకు ఢిల్లీలో జరుగుతాయి మొదట్లో యీ సమావేశాలను 20, 21 తేదీలలో జరపాలని నిర్ణయించారు

అర్థాంతర ఎన్నికలలో ఏయేపార్టీలతో కలసి జనసంఘ్ పని చేసినదో ఆ పార్టీలతో కలిసి లోక్‌సభలో కూడా సంఘటితంగా వ్యవహరించగలదని జనసంఘ్ సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ముజీబుర్ రహమాన్‌కు ఇండియా తోడ్పడాలి

కమలనాయక్ బజాజ్ సూచన

వార్ధాగంజ్, మార్చి 10 (యు ఎన్ ఐ)

సైనిక పరిపాలనద్వారా పాకిస్తాన్ ప్రభుత్వం పీడిస్తున్న సామూహిక హత్యలు భయాందోళన వలసినతులనువ్యతిరేకిస్తూ విరోధించగా పోరాడుతున్న పాకిస్తాన్ నాయకుడు ముజిబుర్ రహమాన్‌కు తమ మద్దతును ప్రకటించడం భారతీయుల కర్తవ్యమని విదర్భ పదేశ్ పతిక్షకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమల్‌నాయక్ బజాజ్ అన్నారు

పాకిస్తాన్ ప్రభుత్వ విషయంలో రహమాన్ మహాత్మాగాంధీ మార్గమైన సహాయ నిరాకరణ పద్ధతిని అనుసరించడం మెచ్చుకోదగినదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో అత్యధిక సంఖ్యాకులకు రహమాన్ నాయకుడనీ అట్ల నాయకుని ప్రభుత్వమింటరీకరణతో అణచివేయటానికి వీలులేకుండా ఇతర దేశాం పౌరులు ఆయనకు తమ మద్దతు ప్రకటించడం ముఖ్యకర్తవ్యమనీ శ్రీ బజాజ్ అన్నారు

రాజమహల్ అభ్యర్థి మరణించాడనే వార్తపై ఖండన

పాట్నా, మార్చి 10 (పి టి ఐ)

రాజమహల్ లోక్‌సభ నియోజకవర్గం అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఉద్వీర్ మరాండి బీహార్ మంత్రి ఒకరు ప్రకటించినట్లు మరణించలేదని బీహార్ అధికార కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. నలినిన్న రాత్రి పి. టి ఐ. వారా సంస్థకు తెలియజేశారు

సంతాల్ పరగణాల డిప్యూటీ కమిషనరతో తాను టెలిఫోన్‌లో మాట్లాడానని శ్రీ పరాండని ఆస్పత్రిలో చేర్చినమాట నిజమేకాని ఆయన మరణించలేదని డిప్యూటీ కమిషనర్ చెప్పారని శ్రీ నలి తెలియ జేసారు

శ్రీ పరాండి "నిమ్రి"అనే గ్రామంలో పర్యటించగా అస్వస్థులై మరణి. దారని పాల్ జర్నల్ పాత్రికి చెందిన మంత్రి శ్రీ జస్టిస్ రిచర్డ్ గత సోమవారంనాడు ప్రకటించారు.

శ్రీ పరాండి పరోక్ష మంది అభ్యర్థులు రాజమహల్ నియోజక వర్గంలో పోటీచేస్తున్నారు ఆయన ప్రత్యర్థులలో పైన పేర్కొన్న మంత్రితూడా అన్నారు.

డా॥ చౌహాన్‌గార్ని సంప్రదించండి

48 సంవత్సరాలుగా సెక్సు (నపుంసకత్వం) చికిత్సలో అనుభవం గల డా॥ చౌహాన్ యావత్ ప్రపంచ సెక్సు స్పెషలిస్టు గార్ని సంప్రదించి మీవైవాహిక జీవితంలో నూతనశక్తి పొందండి. ఒక వేళ చిన్నతనంలో దెబ్బలవలన వల్లనైనా, పెద్దవయస్సులో బలహీనత యింతేవిరంగానైనా బలహీనతమైన గుప్తరోగాలయ దాన కొండా డా॥ చౌహాన్‌గార్ని సంప్రదించి మీ వైవాహిక జీవితాన్ని సుఖమయం చేసుకోండి గమనిక: ప్రతియొక్క బలహీనత లేదా మూత్రముయొక్క నరాల బలహీనత, నరముల నిస్సత్తువు, మొదలైన సెక్సుకు సంబంధించిన అన్ని రోగాలు పూర్తిగ పోగొట్టగలరు

సంప్రదించు సమయము: ఉదయము 9 గంటనుండి సాయంత్రం 9గంటవరకు

కుల్దీప్ మెడికల్ హాల్ (స్థాపితము 1947)

ముకరంజాహిరోడ్, మోజంజాహి మార్కెట్‌వద్ద ఫోన్ 52287

(ప్రిపియర్ ట్రేర్స్ లిమిటెడ్ (ఎడురుగ)

(Khan & Sons)

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

ఇంజనీరింగ్ శాఖ, చుడీబజార్.

టెండరు నోటీసు నెం. 32

తేదీ: 6-3-71

దిగువ తెల్పిన పనులకు హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి స్పెషల్ ఆఫీసర్‌కు అడ్రసుదేన్ దిగువ తెల్పినవారికి 19-3-71 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు అందునట్లుగా సీల్ చేయబడ్డ కోడుదున్నాడు. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రం 3-30 కు తెరువబడును అభిలాషగల కంట్రాక్టర్లు టెండరు ఫారాలను, ఇతరమును సెల్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ సిటీబ్రాంచ్ పత్తర్‌గట్టలో 17-3-71 తేదీ లోపు ఎ-III సి. ఎస్టేట్ పక్క కింద చెలించి సదరు చలాన్‌ను దరఖాస్తు వెంట జతపరచి సిటీ ఇంజనీర్‌కు అందచేయవలెనా టెండర్లు స్పష్టంగా అర్థమయ్యేట్లు వ్రాయవలెను తక్కువ టెండర్ అంగీకరించుటకు స్పెషల్ ఆఫీసర్ బాధ్యులుకారు టెండర్ షెడ్యూల్‌ను 18-3-71 తేదీనుండి ఎమ్. సి. హెచ్. ఇంజనీరింగ్ శాఖ నుండి పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా పైకం	పూర్తి చేయవలసిన గడువు	ధరావతు	టెండర్ 21/2% బిల్లు
1.	మొజంజాహి మార్కెట్ నిర్వహణ	26,000/-	625/-	2 నెలలు	రు. 5/-
2.	బేగం బజార్ మార్కెట్ నిర్వహణ	5,000/-	125/-	3 వారాలు	రు 5/-
3	లింగంపల్లి మార్కెట్ నిర్వహణ	5,000/-	125/-	3 వారాలు	రు. 5/-
4.	మల్లేపల్లిమార్కెట్ నిర్వహణ	5,000/-	125/-	3 వారాలు	రు 5/-
5.	సోమాజిగూడ మార్కెట్ నిర్వహణ	5,000/-	125/-	3 వారాలు	రు 5/-
6	మోతిమార్కెట్ నిర్వహణ				
7.	కందస్వామి మార్కెట్ నిర్వహణ	5,000/-	125/-	3 వారాలు	రు. 5/-
8	అమీర్‌పేట్ మార్కెట్ నిర్వహణ	5,000/-	125/-	3 వారాలు	రు. 5/-
		3,000/-	75/-	3 వారాలు	రు 5/-

(సం) డి. లక్ష్మణ్‌రావు,
సిటీ ఇంజనీర్, ఎమ్ సి హెచ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనులశాఖ (ప్రాజెక్టుల విభాగం)

గోదావరి బారి సర్కిల్ నెం 2 దాదూరి క్యాంప్ జగిత్యాల కరీంనగర్ జిల్లా.

టెండరు నోటీస్

నెం. 5/జివిసి- II/70-71.

ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకు తగిన రిజిస్టర్డు కంట్రాక్టరు మరియు నమోదుకాని సంస్థలు సీలు చేసిన టెండర్లను 12-4-71 తేదీ సా 3 గంటలోగా తమకు అందజేయవలసినదిగా దిగువ సంతకము చేసినవారు కోరుచున్నారు టెండర్లను అదే రోజు సా 3.30 గం పోజరగు టెండరుదార్ల లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరుస్తారు.

క్రమ సంఖ్య	పని వివరము	అంచనా దర రూ లక్షలలో	ధరావతు రూ	టెండరుదాక్యుమెంట్లు మిత్తి ధర రూ. (తిరిగి చెల్లించబడును)	పని పూర్తి వ్యవధి
1.	2	3	4	5.	6
1.	పోచంపాడు పాజెక్ట

క్రీడాభూమి

రెండవ క్రికెట్ టెస్ట్

మొదటి ఇన్నింగ్స్‌లో ఇండియా ఆధిక్యత

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ మార్చి 10 (పి టి ఐ)

భారత వెస్టిండీస్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్ట్ పోటీలో భారత జట్టు వెస్టిండీస్‌పై మొదటి ఇన్నింగ్స్‌లో 188 పరుగుల ఆధిక్యత సాధించింది

మొదటి టెస్ట్‌లో భారత జట్టును పరాజయ స్థితినుండి కాపాడిన క్రికెటర్లు నరేశాయి సోల్కర్ ఈసారికూడా మన జట్టును ఉన్నత స్థితిలో ఉంచారు

నరేశాయి 112పరుగులు సోల్కర్ 55 పరుగులు సాధించారు భారతజట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 352పరుగులు చేసి ఆలవుట్ అయింది

అనంతరం వెస్టిండీస్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట ముగిసేసమయానికి ఒక్క వికెట్టునష్టానికి 150పరుగులు చేసింది

ఓవర్లు 27పరుగులుచేసిఅవుటయ్యారు ఫ్రాంక్ 50పరుగులతోను, దేవిని 33 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు

ఈనెల 12వతేదీ సాయంత్రం ఆటఆపు చేసే సమయానికి 4 వికెట్లకు 247 పరుగులు చేసిన భారతజట్టు నిన్న మరో 105 పరుగులు మాత్రమేచేసి మిగతావారందరూ అవుటయ్యారు

ఇందుకు వెస్టిండీస్ అఫ్‌స్పిన్నర్ నోరీగాయే కారకుడు అతడు 9 వికెట్లు సాధించాడు. ఉదయం "డిన్"ఈడా స్పిన్ బౌలర్లకు చాలా అనుకూలంగా ఉంది

భారత బ్యాట్స్‌మెన్ రెండవ ఇన్నింగ్స్‌లో నరైన ప్రతిభ ప్రదర్శించి జాలక పోయారు

స్కోరు వివరాలు;

వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్: 24

భారతజట్టు మొదటి ఇన్నింగ్స్: మన్కడ్ బి. విలింగ్ వర్త్ 44, గవాస్కార్ సి లాయిడ్ బి నోరీగా 65, సలీమ్‌దురాని సి అండ్ బి నోరిగా 9, నరేశాయి సి విలింగ్ వర్త్ బి నోరీగా 112 వడేకర్ సి కన్హాయ్ బి నోరిగా 0, సోల్కర్ సి అండ్ బి. నోరీగా 55, ఆబిద్ అలీ సి. విలింగ్ వర్ బి నోరీగా 30. వెంకటరాఘవన్ సంప్ట్ విండే బి. నోరీగా 5, కృష్ణమూర్తి సి గోమెజ్ బి నోరిగా 0, ప్రసన్న నాటౌట్ 10 బేడి సిహుల్డర్ బి. నోరీగా 4 ఎక్స్‌ట్రాలు 28 మొత్తం 352 వికెట్ల పతనం: 1-68, 2-90, 3-186, 4-186 5-300, 6-330, 7-337. 8-337. 9-342

వెస్టిండీస్ రెండవఇన్నింగ్ ఫెదరిక్స్ నాటౌట్ 80, కన్హాయిని వెంకటరాఘవన్ బి బేడి 27 సిదేవిస్ నాటౌట్ 33. ఎక్స్‌ట్రాలు 10 మొత్తం ఒక వికెట్టుకు 150 వికెట్ల పతనం: 1-73

భారత జట్టు బౌలింగ్:

ఆబిద్ అలీ:	5-2-3-0
సోల్కర్:	4-1-16-0
ప్రసన్న:	16-5-47-0
బేడి:	19-9-36-1
వెంకటరాఘవన్:	16-3-37-0
దురాని:	2-1-1-0

లంచ్ స్కోర్

వెస్టిండీస్ తన రెండవ ఇన్నింగ్స్‌లో నేడు లంచ్ విరామసమయానికి ఆరు వికెట్లకు 213 పరుగులు చేసింది. దీనితో ఈ టెస్ట్‌లో భారత జట్టుకు విజయావకాశాలు కన్పిస్తున్నాయి.

కొట్టాయం ఫుట్‌బాల్ పోటీలకు 18 జట్లు

కొట్టాయం, మార్చి 10 (వ. టి ఐ)

ఈనెల 14నుండి ఇక్కడి నెహ్రూ స్టేడియంలో ప్రారంభమయ్యే మమ్మెట్టి మమ్పెలాయ్ అఖిలభారతఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో 18టీమ్‌లు పాల్గొంటున్నాయి ఇందులో ఆంధ్ర పోలీసు ఈస్ట్ రైల్వే వాన్‌కూవర్ స్పోర్ట్స్ క్లబ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (హైదరాబాద్) మున్నగు జట్లు ఉన్నాయి

దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) కార్యవర్గం

హైదరాబాద్ మార్చి 10

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర కార్యవర్గ ఎన్నికలు గత ఆదివారంనాడు రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షతన జరిగాయి. ఈ క్రింది కార్యవర్గ సభ్యులు ఐదు సంవత్సరాలపాటు వారి పదవులు నిర్వహిస్తారు

అధ్యక్షుడు: శ్రీ యస్ వి సాంబన్న గుప్త (మదనపల్లి). ఉపాధ్యక్షులు: శ్రీయుతులు వి వేణుగోపాలరెడ్డి (నెల్లూరు). విద్యాపరిషత్ సభ్యుడు వి. వి రఘవాచారి (హైదరాబాద్). కోశాధికారి: శ్రీ ఈశ్వరయ్య (సికింద్రాబాద్). సభ్యులు: శ్రీయుతులు తక్కుల నరసింహమూర్తి (హైదరాబాద్). వి సుబ్బారావు (మదనపల్లి). గౌరిపెద్ది రామకృష్ణారావు (జనగామ). సి హెచ్ వి. సుబ్రహ్మణ్యం (హైదరాబాద్). రాగి నరసింహులు (జనగామ). బోయపాటి నాగేశ్వరరావు తెనాలి). సి కృష్ణయ్య (ఏలూరు). రాధాకృష్ణ జోషి (సికింద్రాబాద్) టి హనుమంతరెడ్డి (కడప). కె. వి. శివకర్మ (కర్నూలు) వి వెంకటసుబ్బయ్య చౌదరి (అనపగర్త). వి డి ప్రసాదరావు (హైదరాబాద్) ఎమ్ ఎల్ నరసింహారావు (ఖమ్మం) వి అంజనేయ శర్మ (హైదరాబాద్). టి లక్ష్మణ బాబ్యులు (షాద్‌నగర్) ఆర్ వెంకట రామారావు (కరీంనగర్). హీరాలాల్ హీరాయా (ఖమ్మం). శ్రీమతి ఎమ్. పేద వల్లి (విశాఖపట్నం)

ట్రస్టీలు: శ్రీయుతులు తోకరాయ్‌లాల్ కపాడియా (హైదరాబాద్). బి వెంకటరామయ్య (కర్నూలు) గోలి ఈశ్వరయ్య (సికింద్రాబాద్) కొంకిమళ్ల నాగభూషణరావు విజయవాడ) వి డి ప్రసాదరావు (హైదరాబాద్), కె. చినవెంకటసుబ్బయ్య (అనపగర్త)

చిన్నతరహా వ్యవసాయ దార్ల సహాయానికి అభివృద్ధి వ్యవస్థలు

హైదరాబాద్, మార్చి 10

చిన్నతరహా వ్యవసాయదార్లకు పెద్ద ఎత్తున ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందజేసే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం, ఎన్నికచేసిన జిల్లాలలో అభివృద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసున్నది ఈ కార్యక్రమం క్రింద. ఆంధ్రప్రదేశ్‌లో కడప నల్గొండ, శ్రీకాకుళం జిల్లాలలో ఈ అభివృద్ధి వ్యవస్థలు ఏర్పాటయినవి

ఆకాశవాణి అధికార్లు కడపజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వి గిరితో జరిపే పరిచయ గోష్ఠిలో ఈ అభివృద్ధి వ్యవస్థల విశిష్టతను. జిల్లా స్థాయిలో పరిపాలనా యంత్రాంగాన్ని కడప జిల్లాలో చిన్నతరహా వ్యవసాయదార్లు ప్రారంభించే పెట్టుబడులు పరిశ్రమల. వ్యవసాయ సంబంధమైన పరిశ్రమల, పశు సంక్షేమానికి ఉదేశించిన పరిశ్రమల వివరాలనూ తెలియజేస్తారు.

ఈ పరిచయగోష్ఠి కార్యక్రమాన్ని రేపు రాత్రి 7-15 గంటలకు గ్రామస్థుల కార్యక్రమంలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం "ఏ" నుంచి. ఆకాశవాణి కడప, విశాఖపట్టణం కేంద్రాలనుంచి వినవచ్చును

నగరంలో టెలిఫోన్ వాడకందార్లకు అధికారుల విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 10

ఇంటినగరంలో టెలిఫోన్లలో లోపాలను సరి చేయడానికి వచ్చే సిబ్బందిని వాడకందార్లు కొన్ని చోట్ల నిరోధించినట్టు లేదా అరికట్టినట్టుకి సిబ్బందిపై చేయి చేసుకున్నట్టూ హైదరాబాద్ టెలిఫోన్ మండలం పరిశీలకు తెలిసింది.

ఈవిధంగా జరుగుతున్నట్టయితే టెలిఫోన్‌లలోలోపాలను సిబ్బందివచ్చి తక్కువకాలంలో సరిచేయడానికి సాధ్యం కాదని ఇందువల్ల టెలిఫోన్ సౌకర్యతో వాడకందార్లు నష్టపోవలసినదిగా విజ్ఞప్తి చేయడమయినదనీ హైదరాబాద్ టెలిఫోన్ మండలం పరిశీలకు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నారు ఆయన తమ ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేశారు.

"సాధారణంగా టెలిఫోన్‌శాఖసిబ్బంది ఉదయం ఆరు గంటలనుంచి సాయంత్రం ఆరుగంటల వరకూ వాడకందార్ల టెలిఫోన్లను తనిఖీచేయడమూ ఆయా లోపాలను సరిచేయడమూ చేస్తూంటారు కొన్ని సందర్భాలలో వారివద్దనిని రాత్రి 9 గంటల వరకూ చేయడం కూడా కద్దు.

టెలిఫోన్ సౌకర్యాల నిర్వహణచూసే ఉద్యోగి వాడకందారు ఇంటికి వచ్చినసమయం అంత అనుకూలంకాని పక్షంలో, అనుకూలమైన సమయాన్ని మృదువుగా సూచించవచ్చును"

పని నిర్వహణలోఉన్న టెలిఫోన్‌శాఖ అధికారుల పట్ల సద్భావమైన రక్షణ కల్పించడం జరిగింది ఇందువల్ల వారివల్ల దౌర్జన్యానికి పూనుకోవడం జరగకపోవడాన్నభివృద్ధి పరిచేందుకు నేరమవుతుంది అని ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు,

సేన్‌పర్మ యు.ఎస్ ఐ కార్యాలయం సందర్శన

న్యూఢిల్లీ మార్చి 10 (యు ఎస్ ఐ)

ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్ పి సేన్‌వర్మ నేడు యు. ఎస్ ఐ వార్తాసంస్థ కార్యాలయాన్ని సందర్శించారు

ఎన్నికల వార్తలను సమాచార సంస్థ ఏ విధంగా సేకరించి వివిధ కేంద్రాలకు సరఫరా చేస్తున్నది ఆయన తెలుసుకున్నారు.

వార్తాసంస్థ ఎడిటర్ జనరల్ మేనేజర్ శ్రీ జి జిమీర్చందానీ శ్రీ సేన్‌వర్మను వివిధ శాఖలకు తీసుకు వెళ్ళారు

నగరంలో నేడు

మధ్యాహ్నం 2 గంటలకు ఉస్మానియా మెడికల్ కాలేజి ఆవరణలో కరతలధ్వనితో రోలింగ్‌బాల్ డిబేటింగ్ పోటీలు ఆంగ్లంలో జరుగుతాయి.

కాలేజ్ వివిధ పాల్ డాక్టర్ బి దయానందరావు ప్రారంభోత్సవంచేస్తారు రోగనిదాన విభాగానికి చెందిన డాక్టర్ వి గోపాలరావు అధ్యక్షత వహిస్తారు

[illegible] కార్మికులకు శ్రీ సంజీవరెడ్డి ఈ నెల 4 తేదీనాడు పారంభోత్సవం జరిపినవి దృశ్యం

బెంగాలీ ప్రజలపై పశ్చిమపాక్ సైనికుల ఘోర హింసాకాండ

ఆనందబజార్ పత్రిక వ్యాసంలో షేఖ్‌ముజీబుర్‌రహ్మాన్ వివరణ

కలకత్తా మార్చి 10 (యు ఎస్ ఐ)

పశ్చిమపాకిస్తాన్ సైన్యం "బంగ్లాదేశం"పైన విరుచుకు పడుతూ పాంతంపై సాగించే అఘాయిత్యాలు అత్యాచారాలు సాగిస్తున్నదని తూర్పు పాకిస్తాన్ నాయకుడు షేఖ్ ముజబుర్‌రహ్మాన్ బెంగాలీ దిన పత్రిక "ఆనంద బజార్ పత్రిక"లో వ్రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

నిరాయుధులైన కార్మికులు రైతులు విద్యార్థులపై పశ్చిమ పాకిస్తానీ సైనికులు అమానుషంగా కాల్పులు జరుపుతున్నారని జాతీయ అసెంబ్లీ సమావేశం ఏర్పాటును తాయిదా వేసినందుకు నిరసన తెలుపడం వారు చేసిన నేరమని ఆయన అన్నారు ఇప్పటికి కొన్ని వేలమంది మరణించినట్టు ఆయన తెలిపారు

స్వల్పంగా బల ప్రయోగం జరిగినదని ప్రదర్శకులు విచ్ఛిన్నకారులని యాహ్యాఖాన్ చేసిన ప్రకటనను షేఖ్ ముజబుర్ రహ్మాన్ ఖండించారు. వాస్తవానికి బంగ్లాదేశ్ ప్రజలపై దమనకాండ సాగిస్తున్నవారు దుష్టులు, విధ్వంసకారులని ఆయన అన్నారు

ప్రజాస్వామిక పద్ధతులలో అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ప్రజలెప్పుడు ప్రయత్నించినా కుట్రలు కుతంత్రాలు పన్నుతున్న దుష్టశక్తులు అడుతగులుతూనే ఉన్నాయని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకుడు జుల్. ఎ భుట్టో మొదటి నుండి అవలంబిస్తున్న పక్ష విధానాలను వివరిస్తూ రహ్మాన్ అన్నారు

ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా మైనారిటి పక్షంవారి తోడ్పాటుతో బంగ్లాదేశ్ ప్రజల ప్రజాస్వామిక హక్కులకు భంగం వాటిలుతున్నదని ఆయన అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లోని మైనారిటిపక్షం దేశంలో ప్రజా స్వామ్యానికి విఘాతం కలుగజేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

నిరాయుధులైన పౌరులపై కాల్పులు జరిగించడం ద్వారా పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం దేశవిచ్ఛిన్నకర పాత్ర నిర్వహిస్తున్నదని రహ్మాన్ అన్నారు.

ఎన్నికలైన తర్వాత ప్రజా ప్రతినిధులకే అధికారం సంక్రమిస్తుందిగాని ఏ వ్యక్తి తనను తాను స్వాధికారిగా వ్యవహరించ జాలడని, ఈ యధార్థాన్ని ఇస్లామాబాద్ పభుత్వం ప్రదర్శించగలదని ఆయన పేర్కొనగలరు.

బంగ్లా దేశంలో ఉండే ప్రతి వ్యక్తి బెంగాలీ అని అతని ధన. మాన. ప్రాణాలకు అన్నిహక్కులకు సంపూర్ణ రక్షణ ఉండాలని జాతీయ అసెంబ్లీ సార్వభౌమాధికారం గల సంస్థ అని జనరల్ యాహ్యాఖాన్ చిత్తశుద్ధితో నమ్ముతున్నట్లయితే వెంటనే సైనికులను బ్యారక్‌లకు తిరిగి వెళ్ళిపోవలసిందిగా ఆదేశించాలని, (2) కాల్పులు తక్షణం విరమించాలని, 3) పశ్చిమ పాకిస్తాన్ నుండి సైనిక దళాలు రప్పించడాన్ని నిలిపి వేయాలని. 4) పరిపాలనా విధుల నిర్వహణలో సైనిక జోక్యానికి స్వస్తి చెప్పాలని, 5) శాంత భద్రతల రక్షణ కార్యక్రమం బెంగాల్ పోలీసులకు అప్పగించాలని, 6) మార్షల్‌లాను ఎత్తివేయాలని 7) ప్రజా ప్రతినిధులకు పరిపాలనను వెంటనే అప్పగించాలని షేఖ్ ముజిబుర్ రహ్మాన్ కోరారు

1958లో పాకిస్తాను పదానిగా ఉన్న బెంగాలీని కుట్రపన్ని తొలగించారని 1969 జనరల్ ఎన్నికల సమయంలో పంజాబీల చేతులలో ఉన్న అధికారం ప్రభుత్వాన్ని స్వాధీన పరచుకున్నదని ఆయన అన్నారు.

రాజ్యాంగ సంబంధమైన వ్యవహారాలు జాతీయ అసెంబ్లీలో పరిష్కారం కాగలవుగాని రహస్య చర్చలద్వారా పరిష్కారం కావని తాను యాహ్యాఖాన్‌కు స్పష్ట పరచినట్టు ముజిబుర్ రహ్మాన్ తెలియజేశారు

ప్రెసిడెంటు సూచించిన చర్చలను బహిష్కరించడం ద్వారా అవామీలీగ్ అధికారం అప్పగింతను ఆటంక పరచిన దన్న విమర్శను ఆయన ఖండించారు తమ పార్టి మెజారిటీలో ఉండి అధికార స్థీకరణానికి అడ్డునిలుస్తుందనడం కేవలం హాస్యాస్పదమని ఆయన అన్నారు

ఆకాశవాణిహైదరాబాద్ కేంద్రంనుంచి కవి సమ్మేళనం

హైదరాబాద్: మార్చి 10

ప్రతిభా పుత్రులు కలిగిన యువ కవులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో. ఆకాశవాణి నిలయంలో ఈనెల 14వ తేదీ ఆదివారం నాడు కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నారు

ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే ఆయా కవులస్వీయకవితల నుంచి కొన్ని అంశాలను యువవాణి-యువజనుల కార్యక్రమంలో 1971 ఏప్రిల్ 18వ తేదీ సాయంత్రమూ 25వ తేదీ సాయంత్రమూ ప్రసారం చేస్తారు.

నూతన వ్యవసాయ విధానాలు అవసరమని రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 10 (యు.ఎస్ ఐ)

పాతవాటితో కూడిన నూతన వ్యవసాయ విధానాలు అనుసరిస్తేనే, ఈ దశాబ్దంలో ప్రజానీకానికి లాభదాయకమైన ఉపాధి సౌకర్యం లభింపగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఇక్కడి అన్నారు.

"శ్యామల విప్లవంలో నూతనాధ్యాయం" అనే వివరణపై ఒకచర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ గిరి పైవిధంగా అన్నారు

స్వయంకృషితో ఉపాధి కల్పించుకునే విస్తృతావకాశాలు ఏర్పడేటట్లు వ్యవసాయ శాస్త్రజ్ఞులు, ప్రణాళికా రచయితలు పథకాలను రూపొందించాలని రాష్ట్రపతికోరారు.

మన వ్యవసాయ వ్యవస్థలో రెండు హెక్టారుకంటే తక్కువ కమతాలు ఉన్నవారే ఎక్కువ మంది ఉన్నారనీ అటువంటి కమతాలు అధికాదాయం ఇచ్చేటట్టుగానూ ఉపాధి అవకాశాలు కల్పించేటట్లుగానూ ప్రయత్నించాలని శ్రీ గిరి ఉద్ఘాటించారు.

ఉత్పత్తి దాయకమైన ఉపాధిని ఎలా ఏర్పరచడమన్నది ఈ దశాబ్దంలో ఎదుర్కొనే సమస్య అని శ్రీ గిరి అన్నారు ఈసమస్య పరిష్కారానికిగాను మన ప్రజాశక్తులను పునః పరిశీలించుకొన వలసిందని ఆయన సూచించారు

మన పొలాలలో పంటలు వేసుకునే పద్ధతి రైతుకు అధికాదాయం తెచ్చేదిగా ఉండాలనీ వ్యవసాయ ప్రధానమైన పరిశ్రమలకు స్థానం కల్పించాలనీ రాష్ట్రపతి సూచించారు వ్యవసాయ కార్యక్రమాలు ఏవైనా, నిరక్షరాస్యులకు. చదువుకున్న వారికి కూడా ఉద్యోగావకాశాలు చూపించేవిగా ఉండాలని ఆయన కోరారు.

నిరాశా నిస్పృహలతో నిండిన జాతి వాతావరణాన్ని మార్చి, ఆశలను ఉత్సాహాన్ని చిగురింపచేసిన భారతీయ శాస్త్రజ్ఞుల కృషిని రాష్ట్రపతి ప్రశంసించారు మన జనాభా 60 కోట్లకు దరిదాపులలో ఉన్న ప్రస్తుత సమయంలో మన కృషిలో ఏమార పాటు తగదని ఆయన హెచ్చరించారు.

మన వ్యవసాయోత్పత్తులను రెట్టింపు చేయగలిగిన కొత్తరకం గోధుమ వంగడాలను కనుగొన్న నోబెల్‌బహుమతి గ్రహీత డాక్టర్ నార్మన్ ఇ బోర్లాగ్ కృషిని రాష్ట్రపతి ప్రశంసించారు.

మరింతగా అధికోత్పత్తిని సాధించడానికి మన రైతాంగం దృక్పథంలో మార్పు రావాలని రాష్ట్రపతి సూచించారు.

శంకరాపురంలో తెలంగాణా ప్రజాసమితి

హైదరాబాద్, మార్చి 10

శంకరాపురం గ్రామంలో తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గ ఎన్నికలు శ్రీ రెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన గత మంగళవారంనాడు జరిగాయి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు

అధ్యక్షుడు: శ్రీ మల్‌రెడ్డి పొన్నారెడ్డి కార్యదర్శి: శ్రీ కొత్త బంగారెడ్డి కోశాధికారి: శ్రీ చెన్నకేశి యాదయ్య.

సభ్యులు: శ్రీయుతులు నర్సిరెడ్డి వెంకయ్య సత్యయ్య మల్లారెడ్డి నర్సింహ

సలహాదారుడు: శ్రీ కొత్త అర్జున్‌రెడ్డి

తూర్పుపాకిస్తాన్ నుండి 70 మంది బిటిష్ పౌరులు లండన్ రాక

లండన్, మార్చి 10 (రాయిటర్) తూర్పుపాకిస్తాన్‌నుండి నేడు 70మంది బ్రిటిష్ దేశస్థులు నేడు ఇక్కడికి విమానంలో వచ్చారు వీరిలో స్త్రీలు పిల్లలు కూడా పలువురు ఉన్నారు

బ్రిటిష్ పౌరులు తమ సహనాన్ని పరీక్షించుకొని తూర్పుపాకిస్తాన్‌నుండి బ్రిటిష్ పౌరుల తరలింపు జరిగినది

విదేశాంగశాఖ అధికారి ఒకరు ఇక్కడ విమానాశ్రయంలో తూర్పుపాకిస్తాన్‌ను వదిలిన బ్రిటిష్‌పౌరులను కలుసుకున్నారు

జీవాహిత జీవితాన్ని సుఖమయం చేసుకోండి

ఎలుకు కర్ర ఇతర పాములు నల్లగుల ఇంటి చికిత్సను పొంది మీ జీవితాన్ని జీవితమును ఆరోగ్యవంతముగానూ సుఖదాయకముగానూ చేసుకోనుటకు | సిఫ్ పరియు చర్మ వ్యాధులు | విషజ్వరాలిన మా ఆరి ఎం. పి. ద్వారా సంపూర్ణ సంపూర్ణ పొడి రోగము జబ్బునము అత్యధిక మున్నగు ఉదర సంబంధమైన వ్యాధులు చర్మవ్యాధులు మరియు దీర్ఘరోగములన్నిటికి చికిత్స చేయబడును

ఒకసారి వాసినగాని ఫలితంచినగానీ బలవృద్ధికి సంతృప్తులు కాగలరు నిపుణులు నిష్ణాతులు బలమైన ఇంజక్షనులు విద్యుత్ యంత్రములద్వారాకూడా చికిత్స చేయబడును కీళ్ళనొప్పులు వాతపోటు నిలబడించి కూర్చొనలేక ఇబ్బందులు పనిచేయు వేళలు ఉదయం 9 నుండి రా 8 గం వరకు

ఫస్ట్‌ఫ్లోర్ సౌత్ ఇండియా ఎక్స్ ఎదుట

ప్రొఫెషనల్ హెల్త్ సెంటర్

బర్కాపేట్ సంపునకు పాత లోయిగూడ సికింద్రాబాద్

150 సంవత్సరాలు

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా లేక పోతే చాలా అనుభవం గల డా॥ మలిక్ స్పెషలిస్టును సంప్రదించి మీ బలహీనతకు సరాల బలహీనతకు నిక్కచ్చిగా చికిత్స చేయబడును 150 సంవత్సరాల నుంచి పద్యమనేది వారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకండు ఆయనను మీరు సంప్రదించి మీ జీవితమును తీపితనికి బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు చికిత్స గోప్యముగా ఉంచబడును మందులు యింటంతో చికిత్సచేయబడును వెంటనే గుణమిచ్చును సంప్రతింపవేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు 5-00నుంచి 8-00 వరకు ఫోన్ నంబర్ 55401

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్ టాకీస్ పది వన్నుపోర్ వారాయణగూడ పోస్టు హైదరాబాద్

(BAP)

ఎన్నిక తర్వాత ఎవరు లీడర్?

యు. బి. లీడర్

ప్రఖ్యాతిగాంచిన వస్త్రాల దుకాణంలో మీ స్వంత హక్కుద్వారా

సూటింగులు, షర్టింగుల

ఇండియాలోని వర్షిముల మిల్స్ నుండి ఎన్నిక చేసుకోండి.

ధర మీ హద్దులలోనె వున్నది నమ్మకంతో కొనండి.

MOHANS MODERN WEAR

Next To Palace Talkies ABID ROAD, HYDERABAD 1 Phone: 53157

A.A.

కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం

నెం: 78/ఎ ఎల్/70 తేది: 24-2-71

ప్రకటన

విషయం: పన్నులు-కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల 1965 చట్టం నిబంధనల ప్రకారం పన్నుల విధింపు ప్రకటన ప్రచురణనెనది

ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల 1965 చట్టం 83 సెక్షన్‌తో చదువున్నటి 81వ సెక్షన్ ప్రకారం భవనాలు, భూములపైన అనిపన్ను విధించుటకు 9-2-70 తేదీ తీర్మానం నెం: 216 లో ఆమోదించబడినదని ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల 1965 చట్టం 83 సెక్షన్ ప్రకారం కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ వారు ఇందుమూలమున తెల్పజేస్తున్నారు కౌన్సిల్ పరిశీలనకు చదువుట తేదీ నుండి ఒక నెలలోపు తమ అభ్యంతరములు అందజేయుటకుగాను 19-2-1970 తేదీన స్థానికంగా ఆంధ్ర ప్రదేశ్: రెవెనుమా-ఇ-దక్కన్‌లో కౌన్సిల్ అభిప్రాయాన్ని పరిశీలించి ఆమోదించి ప్రచురించియున్నారు. నగరంలోవచ్చినఅభ్యంతరాలను తీర్మానం నెం: 67 తేది: 19-6-70 198 తేదీ 8-9-70; 288 తేది: 8-12-70, 359 తేది 9-2-71 లో వివరంగా పరిశీలించి దిగువతెల్పిన షెడ్యూల్స్‌లో వివరించిన రేట్లు పన్నులు: పన్ని ప్రచురించువరకు: అర్థసంవత్సరం వర్తితున్న 1-4-71 నుండి అమలుజరిపి అనిపన్ను మార్చుటకు నిర్ణయం తీసుకున్నారు

మున్సిపల్ కార్యాలయం ఎమ్. ఎస్. ఆర్. ఆంజనేయులు

కరీంనగర్ తేది: 24-2-71 కార్యదర్శి

అనుబంధం I (షెడ్యూల్)

అర్థసంవత్సరం వర్తితున 1-4-71 నుండి అమలు జరిపి వసూలు చేస్తారు ఆ కమితమైన లేదా ఉపయోగించనట్టి భూములు భవనముల విషయంలో మూలధనం విలువపైన గ్రేడ్ చేసిన వర్తులపైన దిగువ తెల్పిన రేట్ల ప్రకారం అనిపన్ను ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల 1965 చట్టం 65 (2 (ఎ) సెక్షన్ ప్రకారం విధించబడును

హక్కుగల భూములు భవనములపైన మూలధనం విలువ	సాధారణ పన్ను	సాధారణ నీటిపన్ను	డ్రైనేజి పన్ను	విద్యుత్ పన్ను	మొత్తం
రూ. 1 నుండి 5 000 వరకు	0-17 1/2%	0-03 3/4%	0-02 1/2%	0-03 3/4%	0-27 1/2%
రూ 5 001 నుండి 10 000 వరకు	0-20%	0-07 1/2%	0-02 1/2%	0-05%	0-35%
రూ 10 001 నుండి 15 000 వరకు	0-22 1/2%	0-07 1/2%	0-02 1/2%	0-05%	0-37 1/2%
రూ 15001 నుండి 20 000 వరకు	0-27 1/2%	0-07 1/2%	0-05%	0-05%	0-45%
రు 20 001 నుండి 50 000 వరకు	0-30%	0-12 1/2%	0-05%	0-06 1/2%	0-55%
రూ 50,001 నుండి 1 00 000 వరకు	0-32 1/2%	0-12 1/2%	0-05%	0-10%	0-60%
రూ. 1 00 000కు పైన	0-35%	0-12 1/2%	0-07 1/2%	0-10%	0-65%

అనుబంధం II (షెడ్యూలు)

అర్థ సంవత్సరం వర్తితున 1-4-71 నుండి కిరాయికు యిచ్చినట్టి భూములు లేదా భవనములకు చెందిన కిరాయి విలువ వర్తితుల గ్రేడ్‌పైన దిగువ తెల్పిన రేటులో అనిపన్ను విధించబడునని ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల 1965 చట్టం 85 (2) (బి) సెక్షన్ ప్రకారం తెల్పనైనది. గ్రేడెడ్ వర్తితులపైన కిరాయి విలువ పైన ఎన్ను రేట్లు.

హక్కుగల భూములు భవనములు లేదా బాకీస్థలాలపైన సంవత్సర కిరాయి విలువ	సాధారణ పన్ను	సాధారణ నీటి పన్ను	డ్రైనేజ్ పన్ను	విద్యుత్ పన్ను	మొత్తం
రు 1 నుండి 600 వరకు	6 75%	2 00%	1 25%	1 00%	11%
రు: 601 నుండి 1 500 వరకు	6 87 1/2%	2 12 1/2%	1.37 1/2%	1.12 1/2%	11.5%
రు: 1501 నుండి 3 000 వరకు	7 00%	2 25%	1 50%	1 25%	12%
రు: 3 001 నుండి 5 000 వరకు	7 12 1/2%	2.37 1/2%	1 62 1/2%	1.37 1/2%	12.5%
రు: 5 001 అంతకు పైన	7 25%	2 50%	1.75%	1 50%	13%

అనుబంధం- III (షెడ్యూలు)

అర్థ సంవత్సరం వర్తితున 1-4-71 నుండి వ్యవసాయావసరానికి మాత్రమే ఉపయోగించనట్టి భూములు: లేదా వాటి ప్రక్కనే వున్నట్టి భూములు భవనములకు మాత్రమే మూలధనం పైన గ్రేడెడ్ వర్తితున దిగువ తెల్పిన ప్రకారం అనిపన్ను విధించబడునని ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాలిటీల 1965 చట్టం 85 (3) సెక్షన్ ప్రకారం తెల్పనైనది.

గ్రేడెడ్ వర్తితుల పైన మూలధనం విలువపైన పన్ను రేట్లు

భూముల మూల ధనం విలువ	సాధారణ పన్ను	సాధారణ నీటి పన్ను	డ్రైనేజ్ పన్ను	విద్యుత్ పన్ను	మొత్తం
రు: 1 నుండి 5 000 వరకు	0.17 1/2%	0 03 3/4%	0 02 1/2%	0.03 3/4%	0.27 1/2%
రు: 5.001 నుండి 10,000 వరకు	0.20%	0 07 1/2%	0 02 1/2%	0 05%	0 35%
రు: 10 001 నుండి 15 000 వరకు	0.22 1/2%	0 07 1/2%	0.02 1/2%	0 05%	0 37 1/2%
రూ: 15,001 నుండి 20.000 వరకు	0 27 1/2%	0 07 1/2%	0 05%	0 05%	0 45%
రు: 20 001 నుండి 50 000 వరకు	0.30%	0.12 1/2%	0 05%	0 07 1/1%	0 55%
రు: 50 001 నుండి 1,00 000 వరకు	0 32 1/2%	0.12 1/2%	0 05%	0 10%	0 60%
రు: 1 00 000 అంతకు పైన	0.35%	0.12 1/2%	0 07 1/2%	0 10%	0 65%

అనుబంధం- IV (షెడ్యూల్)

అర్థ సంవత్సరం వర్తితున 1-4-71 నుండి వ్యవసాయమునకే ప్రత్యేకంగా వినియోగించు భూముల విషయంలో తరి మెట్ట భూములకు క్రమంగ

కొత్త రఘురామయ్య, కె. ఎల్. రావు ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

నారాయణ (కరీంనగర్) శ్రీ జి. ఎస్. మేల్కోటే (హైదరాబాదు) శ్రీ తులసీరామ్ (పెద్దపల్లి) శ్రీ హషిమ్ [సికింద్రాబాద్] తమ ప్రత్యర్థులయిన కాంగ్రెస్ అభ్యర్థులను పెద్దమెజారిటీతో ఓడించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ రిజర్వుడ్ స్థానాలనుకూడా ప్రజాసమితియే గెలుచుకున్నట్లు రాత్రి రెండుగంటలకు తెలిసినది.

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ డి. కె. సత్యారెడ్డిపై 1[illegible]711 వోట్ల మెజారిటీతో రాజా రామేశ్వరరావు గెలుపొందినట్లు నాగర్‌కర్నూల్ రిజర్వుడ్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మహేందర్‌నాథ్‌పై శ్రీ భీష్మదేవ్ 48 వేల మెజారిటీతో గెలుపొందినట్లు తెలిసినది. దీనితో కాంతపరకు ఏడు స్థానాలను ప్రజాసమితి గెలుచుకున్నది.

పార్లమెంటు స్థానాలకు పోటీచేస్తున్న ఇద్దరు రాష్ట్రమంత్రులు శ్రీ అప్పల నాయుడు [అనకాపల్లి] శ్రీ అంకినీడు ప్రసాదరావు [బంగోలు]లకు నేటి అర్ధరాత్రివరకు అందిన సమాచారాన్నిబట్టి తమ ఉభయులకు తమ ప్రత్యర్థులకంటేఅధికంగా వోట్లువచ్చినప్పటికీ అనధికారికంగా తెలిసినది కడపనుండి పోటీచేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ తుక్కారెడ్డి నిజామాబాద్ నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామగోపాల్‌రెడ్డి మిర్యాలగూడెంనుండి పోటీచేస్తున్న మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి గెలుపు ఖాయమని నేటి అర్ధరాత్రివరకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

రాష్ట్ర అర్థిక మంత్రి శ్రీ నిజయ భాస్కరరెడ్డికి సోదరుడైన శ్రీ కోదండ రామిరెడ్డికి కర్నూలు నియోజక వర్గంలో వోట్ల లెక్కింపులో నేటి అర్ధరాత్రి వరకు తన ప్రత్యర్థులకంటే రెండు లక్షల వోట్లు అధికంగా వచ్చినట్లు తెలిసినది.

హైదరాబాద్

శ్రీ జి. ఎస్ మేల్కోటే (టి పి. ఎస్) 1,34,941
బద్రుద్దీన్ తయ్యబ్జీ (ఇం) 85,529
రాయనం వెంకట్రావు (ఇం) 4 324
మహమ్మద్ మజహరుద్దీన్ (మైనారిటీ లేబర్) 3,126
మీర్ వైజ్ అలీషాహీన్ (ఇం) 2 0[illegible]0
కెప్టెన్ యం. ఎస్ అన్వారీ (తెలంగాణా కాంగ్రెస్) 2 516
అబ్దుల్ మజీదేఖాన్ (ఇం) 1,186
ఎస్ బి షాఅలి (రివల్లిక్) 1,0 08
మొత్తం వోట్లు: 4,90,971 పోలయిన వోట్లు 2 42,630; చెల్లనివోట్లు 7206

గత జనరల్ ఎన్నికలలో శ్రీ మేల్కోటే ఇదే నియోజకవర్గం నుండి పోటీచేసి స్వతంత్రుడు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ అభ్యర్థి శ్రీ మహమ్మద్ హుసేన్‌పై 45 వేల వోట్ల అధిక్యతతో గెలుపొందారు.

డాక్టర్ మేల్కోటే ఈసారి తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థిగా పోటీచేసారు. కాంగ్రెసుపార్టీఆయనకు పోటీగా అభ్యర్థినినిలువలేదు ఆయనతో పోటీచేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ బదుద్దీన్‌తియ్యబ్జీనిఅధికార కాంగ్రెస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ మితవాద కమ్యూనిస్టుపార్టీ ఈ మూడు పార్టీలు బలపర్చాయి

సికింద్రాబాద్

శ్రీ యం. యం. హషిమ్ (ప్రజాసమితి) 98,620
లక్ష్మీనారాయణయాదవ్ [అఖిలభారత కాంగ్రెస్] 74,877 ఓట్లు సంపాదించారు.

బద్రివిశాల్‌పత్తి [ఎస్. ఎస్. పి] 27 828
వి. వి రంగారావు [ఇండిపెండెంట్] 2277
శ్రీమతి టి ఎస్. సదాలక్ష్మి [తెలంగాణా కాంగ్రెస్] 2082
టి. డి. గౌరీశంకర్ 1981
వి. దేవతారం రామచంద్రరావు (ఇం) 1932
బాకర్ అలీమిర్జా (ఇం) 1456
సి ఎల్లప్ప (ఇం) 1076
ఉస్మాన్ బిన్‌సాలె (ముస్లిమ్‌లీగ్) 859
బి. సి. రత్నాకర్ (ఇం) 791
టి కె కోదండరామ్ (ఇం) 761
ఎస్ ఆర్. జోగారావు (ఇం) 697
ఎస్ దశరథ్ (ఇం) 598
కె శేషాచారి (ఇం) 346

మొత్తం వోట్లు 513949. పోలయిన వోట్లు 221915 చెల్లని వోట్లు 5103 మొదటి ముగ్గురు అభ్యర్థులు తప్ప మిగతా 13 మంది డిపాజిట్లు కోల్పోయారు రద్దయిన లోక్‌సభ ఈ నియోజక వరానికి ప్రతినిధిగా శ్రీ బాకర్ అలీమిర్జా ఉన్నారు. 1967 ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికయినా తెలంగాణా సమస్యపై ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోవడంవల్ల నిరసనగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామాఇచ్చి ప్రతిపక్ష స్థానాలలో వచ్చి కూర్చున్నారు.

ఈ విధంగా రాజీనామా చేసినది ఆయన ఒక్కరే ఇప్పుడుఆయన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి డిపాజిట్ కోల్పోయారు ఇప్పుడు ఎన్నికైన శ్రీ యం యం. హషిమ్ జానన నభ్యుడు.

వరంగల్

వరంగల్ నియోజకవర్గంనుండి ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఎస్ బి గిరి దాదాపు లక్ష వోట్ల మెజారిటీతో గెలుపొందారు

శ్రీ ఎస్ బి గిరి 1 82,258
శ్రీ కె. సుదర్శనరెడ్డి [అధికార కాం.] 88 618
శ్రీ బందారు సదాశివరావు [జనసంఘ్] 38,139
శ్రీ దాగంటి శంకరరావు [ఇం] 15 990
శ్రీ లోకల లక్ష్మారెడ్డి [ఇం] 9 672

ఇంతకుముందు ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. సురేందర్ రెడ్డి ఎన్నికైనారు ఇండిపెండెంట్ అభ్యర్థులు, జనసంఘ్ అభ్యర్థి డిపాజిట్లు కోల్పోయారు శ్రీ సురేందర్‌రెడ్డి ఇప్పుడు ప్రజాసమితిలో ఉన్నారు ఐతే ఆయన ఈ ఎన్నికలలో పోటీ చేయలేదు

శ్రీ గిరి 1967 లో సికింద్రాబాద్‌నుండి పోటీ జేశారు ఐతే అప్పట్లో శ్రీ గిరిపై పోటీచేసిన శ్రీ బాకర్ అలీమీర్జా కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపొందారు

ఈ నియోజకవర్గంలో మొత్తం వోట్లు 5 53,651
పోలైన వోట్లు 3 37,683
చెల్లని వోట్లు 10,066

పెద్దపల్లి

(రిజర్వుడు)

శ్రీ తులసీరామ్ (ప్రజాసమితి) 1,65 054
శ్రీ యం ఆర్. కృష్ణ (అ కాం) 56,828
ఎలగందుల దుర్గయ్య (ఎస్ ఎస్. పి.) 13 030
బొప్పూరి దేవయ్య (ఇం) 9 685
యం. కె మాణిక్‌రావు (ఇం) 4 277

ప్రజాసమితి అభ్యర్థి శ్రీ తులసీరామ్ దేశిలో చిత్తుగా ఓడిపోయిన శ్రీ యం. ఆర్ కృష్ణ కేంద్రప్రభుత్వంలో హోంశాఖామంత్రి శ్రీ చవాణ్ తొలి జనరల్ ఎన్నికలనాటి నుండి ప్రతిసారి ఆయన ఇదే నియోజకవర్గం నుండి పరస్పరపక్ష ఎన్నికలలోనూ గెలుచుకుంటూవచ్చారు.

కరీంనగర్

శ్రీ యం. సత్యనారాయణరావు [టి పి ఎస్] 1 19 869
శ్రీ వి జగపతిరావు [అ కాం] 1 09 848
రాజ ప్రభాకరరెడ్డి [ఇం] 17 3 1
గోపు నయీదేవ్ [పనుకబడిన జాతుల మహాసభ] 6 929

మొత్తం వోట్లు 5 48 823 పోలయిన వోట్లు 2 63 288, చెల్లనివోట్లు 9301 ఈ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్‌తో గడపోటిని ఎదుర్కొని ప్రజాసమితి ఈ స్థానాన్ని పదవిలో మెజారిటిని గెలుచుకున్నది. రద్దయిన పార్లమెంటులో ఈ నియోజకవరానికి ప్రాతినిధ్యం వహించిన శ్రీ జె రమాపతిరావు [కాంగ్రెసు] ఈసారి పోటీ జేయలేదు

గుంటూరు

శ్రీ కొత్త రఘురామయ్య [అ కాం] 2 60 086
శ్రీ జూపూడి యజ్ఞనారాయణ [జనసంఘ్] 69,168
వేమూలపల్లి శ్రీ కృష్ణ [మితవాద కమ్యూనిస్టు] 47 428
మోటూరి హనుమంతరావు [స్వతంత్ర] 29 340
కొల్లా వెంకయ్య [ఇండి] 4,613
జి. నరహరి [ఇండి] 1 [illegible]61
జి లక్ష్మీనారాయణ [ఇండి] 1,640
ఇంటూరి సాంబశివరావు [ఇండి] 1 424
ఒంగోలు పాపారావు [ఇండి] 979

మొత్తం వోట్లు 6,29 [illegible]61 పోలయిన వోట్లు 4240 09. చెల్లని వోట్లు 7570

లోగడ ఈ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యులుగా ఉన్న శ్రీ కొత్త రఘురామయ్య ఈ సారి కూడా ఈ స్థానాన్ని దక్కించుకున్నారు. ఆయనతో పోటీచేసిన వోడిపోయిన వారలో అఖిల భారత జనసంఘం ఉపాధ్యక్షులు శ్రీ జూపూడియజ్ఞనారాయణ కూడా ఉన్నారు

విజయవాడ

విజయవాడలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కె యల్ రావు లక్షాయాభై వేల వోట్ల మెజారిటీలో గెలుపొందారు.

డాక్టర్ కె యల్. రావు (అధికార కాం) 2 51,917
శ్రీ దాసరి నాగభూషణరావు (కమ్యూ) 95 913
అలనపూరి రాజయ్య (ఇం) 8 2[illegible]0
నాదెండ్ల సత్యనారాయణ (ప్రతిపక్ష కాం) 4893

డాక్టర్ కె యల్. రావు ఈనియోజక వర్గంనుండి తొలిగ ఎన్నికైనారు. రెండవ సారి డాక్టర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

ప్రతిపక్ష కాంగ్రెస్ ఇండిపెండెంట్ అభ్యర్థులకు డిపాజిట్లు పోయాయి

విజయవాడ నియోజకవర్గంలో మొత్తం వోటర్లసంఖ్య 6 66,653.
పోలైనవోట్లు 3,67 036
చెల్లని వోట్లు 6 553

గుడివాడ

గుడివాడలో అధికారకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మాగంటి అంకినీడు రెండు లక్షల పదివేల నాలుగువందల ముప్పైనాలుగు వోట్ల మెజారిటితో గెలుపొందారు

మాగంటి అంకినీడు (అ.కాం) 2,79 224
హెచ్ ఆర్ సాయిబాబారావు (స్వ) 6 8791
మానికొండ సుబ్బారావు (మార్క్సిస్టు) 39561
బి ఆశీర్వాదం (ఇం) 6227

లోగడకూడా పార్లమెంటు సభ్యులుగా ఉన్న శ్రీ అంకినీడు ఈ సారి కూడా ఈ స్థానాన్ని దక్కించుకున్నారు గత ఎన్నికలలో మార్క్సిస్టు అభ్యర్థి శ్రీనాగభూషణంపై నలభైవేల మెజారిటితో శ్రీ అంకినీడు గెలిచారు.

ఈ నియోజకవర్గంలోని మొత్తంవోటు 5 61 062 పోలయినవోట్లు 4 00,778 చెల్లని వోట్లు 6,969

మచిలీపట్నం

మేడూరి నాగేశ్వరరావు (అ-కాం) 2,78,614

అత్యవసర సమయంలో విద్యుచ్ఛక్తి అంతరాయం

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, మార్చి 10

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికల ఫలితాలు వోట్ల వివరాలు వరుసగా వెలువడుతున్న సమయంలో "ఆంధ్రభూమి" కార్యాలయం విద్యుచ్ఛక్తి అంతరాయానికి గురి అయినది కొలిపింటర్లు స్థంభించాయి తండోపతండాలుగా కార్యాలయం ముంగిట లోపల ప్రజానీకం గుమిగూడారు.

అటువంటి సమయంలో విద్యుచ్ఛక్తి సరఫరా అంతరాయంవల్ల ప్రజలలో ఉద్రిక్తత విపరీతంగా పెరిగినది. ఐదు సార్లు అంతరాయం కారణంగా వార్తల సమీకరణ అస్తవ్యస్తమైనది. విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులకు పరిస్థితిని ఎంతగా వివరించినా సత్వర చర్యలు తీసుకోలేదు వారి మందకొడి ప్రవర్తన ముఖ్యంగా ఇటువంటిఅసాధారణసమయంలో అందరికీ ఆగ్రహం కలిగించినది.

తూర్పుపాకిస్తాన్‌లో ముజిబుర్ రహమాన్ పాటకు తిరుగులేని స్థితి

ఢాకా, మార్చి 10 (ఏ ఎస్ పి)

తూర్పు బెంగాల్‌లో జాతీయోద్యమం ప్రారంభమైనప్పటినుండిరాష్ట్రపతి యాహ్యాఖాన్ అవామీలీగ్ అధ్యక్షుడు షేఖ్ ముజిబుర్ రహ్మాన్ పరిపాలన కిందకు వచ్చినది అన్ని వ్యవహారాలు ఆయన ఆదేశాల నుసరించి జరుగుతున్నాయి.

సహాయ నిరాకరణ ప్రారంభం కావడంతో ప్రభుత్వం పూర్తిగా స్తంభించి పోయింది జాతీయోద్యమాన కార్యక్రమం వారంరోజులపాటు కొనసాగుతుంది

అనేక విదేశ విమానాలు తమ తమ దేశాల పౌరులను తీసుకుపోవడానికి ఢాకా విమానాశ్రయం చేరుకున్నాయి

అవామీలీగ్ నాయకుడు షేఖ్ ముజిబుర్ రహ్మాన్ అబ్దుల్ హమీద్‌ఖాన్‌భషానీ ఒక ప్రకటన చేస్తూ తూర్పుపాకిస్తాన్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి బంగ్లా దేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుచేయాలని కోరారు

ఆక్కడక్కడ ట్రాఫిక్ పోలీసులుతప్ప శాంతి భద్రతలు చూస్తున్నది ముజిబుర్ రహ్మాన్ వలంటీర్లేనని రాయిటర్ ఏజెన్సీ తెలుపుతున్నాడు

విమానాశ్రయంవద్ద సైనిక బలగాలు ఎక్కువగా ఉంది.

రాజషాహీలో కర్ఫ్యూ

తూర్పు పాకిస్తాన్ యూనివర్సిటి ఉన్న రాజషాహీలో సైన్యం కర్ఫ్యూ విధించింది సైన్యం గైకొన్న చర్యను అవామీలీగ్ విమర్శించింది కర్ఫ్యూ విధించ డానికి సైనికాధికారులు రీజనేమీ చెప్పలేదు,

పాకిస్తాన్ రేడియా ఈవిధ్య మౌనంగా ఉన్నదలా ఇటీవ తూర్పుపాకిస్తాన్‌కై నడిపిస్తూ పరిస్థితిని గురించి తెలిపింది విద్యా సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయడంలేదు ఉభయ పాకిస్తాన మధ్య కమ్యూనికేషన్లు లేవు కేంద్ర సర్వీసులవారు నమ్మకలేదని అవామీలీగ్ కార్యదర్శి తాజుద్దీన్ అహమద్ తెలిపారు

భుట్టోపై తిరుగుబాటు

వచ్చిన పాకిస్తాన్‌లో మెజారిటి పార్టీ అయిన పీపుల్స్ పార్టీలో చీలికలు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి అవామీలీగ్ సూచించిన అరు సూత్రాలపట్ల భుట్టోతన నిర్దేశకమైన వ్యతిరేకతను కొనసాగించే పక్షంలో పార్టీనుండి వెడలగ గలమని కొందరు సభ్యులు పార్టీ నాయకుడు భుట్టోకు స్పష్ట పరచినట్లు తెలుస్తున్నది. వారు అవామీలీగ్ సభ్యత్వం కోరుతున్నట్లు కూడా తెలుసున్నది

పాకిస్తాన్ ముస్లింలీగ్ కౌన్సిల్ అధ్యక్షుడు పీర్ పీరాలీ మహమ్మద్ జమాత్ ఇస్లామీ నాయకులు ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ షేఖ్ ముజిబుర్ రహ్మాన్‌ను కలుసుకొన డానికి ఢాకాచేరాలని కోరారు దేశ సమగ్రతను కాపాడడానికి ఈ చర్యలు అత్యవసరమని వారు యాహ్యాఖాన్‌కు స్పష్టపరచారు.

షేఖ్ ముజిబుర్ రహ్మాన్ హిందుస్థాన్ స్టాండర్డ్ పత్రికలో కూడా ఒక వ్యాసం రాస్తూ తూర్పుపాకిస్తాన్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి బంగ్లా దేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుచేయాలని కోరారు

ఆక్కడక్కడ ట్రాఫిక్ పోలీసులుతప్ప శాంతి భద్రతలు చూస్తున్నది ముజిబుర్ రహ్మాన్ వలంటీర్లేనని రాయిటర్ ఏజెన్సీ తెలుపుతున్నాడు

విమానాశ్రయంవద్ద సైనిక బలగాలు ఎక్కువగా ఉంది.

బడ్జెట్ సమర్పణ

హైదరాబాద్ మార్చి 10

రాష్ట్ర శాసన సభలో రేపు ఆర్థిక మంత్రి శ్రీ నిజయభాస్కర రెడ్డి వచ్చేఆర్థిక సంవత్సరానికి గాను "వోట్ ఆన్ అకౌంట్" బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

విధానసభ విధాన పరిషత్తుకూడా రేపు మధ్యాహ్నం 12 గంటలకు సమావేశమౌతాయి ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తిగానే సమావేశం మూడు రోజుల పాటు జాయిదా పడుతుంది

ప్రస్తుత సమావేశాలు పదిరోజులపాటు మాత్రమే జరుగుతాయి చర్చనియాంశాలలో అతిముఖ్యమైన విషయాలేమి లేవు.

బెంగాల్ ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

సాయంత్రం 4-30 గంటలకే పోలింగ్ పూర్తి అయినది. పోలింగ్ నిర్వహణకు కావలసిన సిబ్బంది. రక్షణకు సాయుధబలాలు లభించడం ఆలస్యం కావడంవల్ల ఆ కేంద్రాలలో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైనది అందువల్ల ఆ కేంద్రాలలో మాత్రం అర్ధరాత్రి వరకు పోలింగ్ గడవు పొడిగించారు

వదహారు జిల్లాలలోని అన్ని కేంద్రాలలోనూ గట్టి బందోబస్తు ఏర్పాట్లు మధ్య పోలింగ్ జరపవలసివచ్చినది అయినప్పటికి మొత్తంమీద వాతావరణంశాంతిగానే అధికసంఖ్యలో వోట్లు పోలుకావడం విశేషం

అసలు పోలింగ్ ఎలా జరుగుతుందా అని అందరుభయపడితే చివరకు స్త్రీలు కూడా అధికసంఖ్యలో పాల్గొనడం అన్ని పార్టీలకూ విస్మయ కారణమైనది

పోలింగ్ పూర్తికాగానే ముందు జాగ్రత్త దృష్ట్యా రాష్ట్రమంతటా 144 వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 6 గంటలవరకూ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. అవసరమైతే కర్ఫ్యూ విధించవలసినదిగా మేజిస్ట్రేట్లకు సూచనలు ఇచ్చారు.

నేటి రాత్రి 10 గంటల నుండి ఏడు గంటలసేపు 24 పరగణాల జిల్లాలోని నాలుగు ప్రాంతాలలోను, జాదవ్‌పూర్, డమ్‌డమ్ ప్రాంతాలలోనూ కర్ఫ్యూ విధించారు

నగరంలోనూ 24 పరగణాల జిల్లాలోనూ, హౌరాలోనూ కొన్ని చోట్ల జరిగిన దౌర్జన్య సంఘటనలలోనూ సైనికుల కాల్పులలోనూ ఒక వర్గముల నక్సలైట్ నాయకునితోసహా పదిమంది మరణించారు నగరంలోనూ జిల్లాలలోనూ పలుచోట్ల పేలుడు పదార్థాలు వినరవేసినప్పటికి పోలింగ్‌కు అంతరాయం కలగలేదు

ఒరిస్సా అసెంబ్లీలో 17 స్థానాలు కాంగ్రెసు వైపు

భువనేశ్వర్, మార్చి 13 (యు ఎన్ ఐ)

ఒరిస్సా అసెంబ్లీలోని మొత్తం 189 స్థానాలలో నేటి రాత్రి 12-30 వరకు కేవలం 26 స్థానాల ఫలితాలు మాత్రమే వెలువడియినవి. దీనిలో అధికార కాంగ్రెసుకు పదిహేడు స్థానాలు స్వతంత్ర పార్టికి ఆరు స్థానాలు ఉత్కళ కాంగ్రెసుకురెండు స్థానాలు లభించినవి ఒక ఇండిపెండెంట్ కూడా గెలిచాడు

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నిజాపట్నాయక్ ఒక పార్లమెంటుస్థానానికి నాలుగు అసెంబ్లీ స్థానాలకు పోటీచేసినారు. ఈనాలుగుఅసెంబ్లీస్థానాల్లోఆయన్ను ఓడిపోయారు లోక్‌సభ స్థానం నోవ లెక్కింపు ఇంకా పూర్తి కాలేదు.

జనాభాలెక్కల సేకరణ కార్యక్రమం ప్రారంభం

న్యూఢిల్లీ మార్చి 10 (యు ఎన్ ఐ)

1971 జనాభా లెక్కల కార్యక్రమం నేడు దేశవ్యాప్తంగా ప్రారంభమైనది.

దేశంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ప్రారంభమై ఇప్పటికి నూరు సంవత్సరాలైనది.

న్యూఢిల్లీలో నేడు ఉప్పరపాలెయులు రాష్ట్రపతి నివాసానికి ప్రధాని నివాసానికి వెళ్ళి లెక్కలు వ్రాసుకున్నారు ఈ రెండుచోట్ల లెక్కల సేకరణ లేనప్పుడు ఢిల్లీ జనాభా లెక్కలనీ ప్రసక్తిలేదు అక్కడ ఉన్నారు.

1971 జనాభా లెక్కలను సేకరించేటప్పుడు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వలసపడుతున్న ధోరణులను గురించి కూడా వివరాలు సేకరిస్తారు

నేడే విధాన సభ సమావేశం

హైదరాబాద్ మార్చి 10

రాష్ట్ర విధానసభ సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి ఈ నెలాఖరివరకూ ఈసమావేశాలు జరగవలసి అవసరం కొనసాగుతున్నాయి

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రతి రోజు సభా కార్యక్రమాల సమీక్షను తెలుగులో రాత్రి 7-75 గంటలకు ప్రసారం చేసుంది

సభ సమావేశమయ్యే రోజులలో ఆకాశవాణి వార్తావాహిని కార్యక్రమం ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతుంది

సభా కార్యక్రమాల సమీక్షను ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం-'ఎ' నుంచి కడప, విశాఖపట్టణం కేంద్రాల నుంచి. ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి వినవచ్చును

బంగారు పాప

జగ్గయ్య కృష్ణకుమారి జమున ఎన్ వి రంగారావు దర్శకత్వం: బి.ఎన్. రెడ్డి
రేట్లు: 0-50 0-75 1-00.1-50. 2/-

Prabhat

నేడు ఉ 11-00 గంటల ఆట

బంగారు పాప

జగ్గయ్య కృష్ణకుమారి జమున ఎన్ వి రంగారావు దర్శకత్వం: బి.ఎన్. రెడ్డి
రేట్లు: 0-50 0-75 1-00.1-50. 2/-

నిజామాబాదులో 144 సెక్షన్ విధింపు

నిజామాబాద్, మార్చి 10

నిజామాబాదులో నేడు రేపు నకల ఊరేగింపులను నిషేధిస్తూ 144 సెక్షన్ విధించారు కొందరు రిజర్వ్ పోలీసు దళాలను నగరంలో వివిధ ప్రాంతాలలో నియమించారు వోట్ల లెక్కింపు నిజామాబాదు, బోధన్, ముధోల్‌లో జరుగుతున్నది

Prabhat

3 రోజులు మాత్రమే
మార్చి 12, 13, 14 తేదీలు
రోజూ ఉదయం 11-30 ఆట

అంతులేని హంతకుడు

ఎమ్ జి రామచంద్రన్, బి. సరోజాదేవి నగేష్
రేట్లు: 0-50.0-75. 1-00.1-50,2-00

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్ఆరోగ్యాన్ని పొందుటకు సిద్ధ స్పెషలిస్టును సంప్రదించండి
(20 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు)

వీరనమ్ము సరమల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ వివాహాన్ని జీవితాన్ని సుఖవంతం చేసుకోండి వరమల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రికి చికిత్సవల్ల కూడా నయం చేయబడును

సంప్రదించు వేళలు. ఉ 8-00నుండి 1-00 గంట సా. 4-00 నుండి రాత్రి 9-30 వరకు

రాయ్ మెడికల్ హాల్

మొదటి అంతస్తు సినిమా మేరీ రోడ్ మనోహర్ టాకీస్ వద్ద సికింద్రాబాద్
ఫోన్ 72184

ఇటీవలే వచ్చాయి!

స్ట్రీట్ లైట్ మరియు రమ్యమైన రకములలో
డే లైట్ బ్రాండు ఫ్లోరెసెంటు పిక్చర్లు

సంప్రదించండి: సెన్సర్స్ నటరాజ్ ఎలక్ట్రికల్స్,

కర్బలామైదాన్ మహాత్మాగాంధీరోడు సికింద్రాబాదు-3
ఫోన్: 76012 మరియు 75728 టెలెగ్రా: 016/859

రెడీ స్టాకులనుండి: ఫ్లోరెసెంటు ట్యూబు రూ 7-50 మాత్రమే.

B.A.P.

FOR MARRIAGES AND ALL OCCASIONS

Latest and Lovely
SAREES

Banaras, Bangalore, Kanjeevaram, Gadwal
Dharmavaram and Patola Silk Sarees

Visit our shop for most reasonable rates

THUNGA SWAMY

CLOTH MERCHANTS
Opp. DILSHAD TALKIES
Sultan Bazar Phone: 43510 Hyderabad

తుంగ స్వామి

కాత్ మర్చంట్స్

దిల్షాద్ టాకీస్ ఎదుట, సుల్తాన్‌బజార్, ఫోన్: 43510 హైదరాబాద్.

మీ బ్యాంక్
అలహాబాద్ బ్యాంక్

అన్ని బ్యాంకింగ్ సౌకర్యాలున్నాయి—
సేవింగ్స్ బ్యాంక్, కరెంట్ అకౌంట్, ఫిక్స్డ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్లు, సేఫ్ డిపాజిట్ లాకర్లు, ప్రయాణికుల చెక్కులు, అప్పులు, అడ్వాన్సులు, విదేశీ మారక ద్రవ్య సౌకర్యం—

మీకు అలహాబాద్ బ్యాంక్ ఓ ప్రతినిధి

అలహాబాద్ బ్యాంక్

హెడ్ఆఫీసు: 14, ఇండియా ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా-1
బి. కె. ముఖర్జీ, కస్టడియన

SEKAI/204/71

Printed by K. R. Pattabiram, M.A for the Proprietor of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.